శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త



## మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి

### లిఖితపూర్వకంగా అడిగిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త** దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వివరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. లోక్‌సభలో ఆయన ఈ మేరకు మత్స్యకారుల సంక్షేమానికి సంబంధించి పలు ప్రశ్నలు వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యకారుల నైపుణ్యాభివృద్ధికి, శిక్షణ అందించడానికి ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్లో భీమా ప్రయోజనాలను పొందిన మత్స్యకారుల వివరాలు తెలియజేయాలన్నారు. వారి కోసం అమలు చేస్తున్న ప్రాజెక్టులపై వివరాలు అడిగారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఫిషరీస్, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 15,46,004 మంది, నెల్లూరు జిల్లాలో 1,81222 మంది మత్స్యకారులు ఉన్నారన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద నైపుణ్యాభివృద్ధి, శిక్షణలు, అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే మత్స్యకారులు, మత్స్య కార్మికులు, చేపల విక్రేతలు, వ్యవస్థాపకులు, అధికారులు, మత్స్య సహకార సంఘాలు, సభ్యులకు ప్రత్యేక ఎక్స్‌పోజర్ సందర్శనల ద్వారా ప్రత్యేక దృష్టి పెడుతుందన్నారు. ఫిషరీస్ శాఖ, ఫిషరీస్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ పిఎంఎంఎస్‌వై కింద మత్స్యకారులు, చేపల పెంపకందారులకు ప్రమాద బీమా కవరేజీని అందిస్తుందని, ఇందులో బీమా ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్రాలు భరిస్తాయన్నారు. లబ్దిదారుని నుంచి ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. దీని కింద మరణం లేదా శాశ్వత వైకల్యం ఏర్పడితే రూ.5,00000, పాక్షిక వైకల్యం ఏర్పడితే రూ.2,50000 అందుతాయన్నారు. ఒకవేళ ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చేరితే ఖర్చుల కింద రూ. 25000 అందజేస్తున్నామని చెప్పారు. 2021 - 22 నుండి 2023 - 24 వరకు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024- 25) 1 కోటి 32 లక్షల మంది లబ్ధిపొందారన్నారు. ఇక గ్రూప్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ స్కీమ్ (జిఎఐఎస్)లో చేరేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుముఖంగా లేదన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ఫ్లాగ్ షిప్ పథకం కింద వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం అమలుకు 2020 - 21 నుండి 2024-25 వరకు రూ.3490 కోట్ల ఆర్థిక కేటాయింపు జరిగిందన్నారు. ఇందులో ఫిషింగ్ హార్బర్ల ఆధునికీకరణ, ఫిషింగ్ హార్బర్ నిర్వహణ డ్రెడ్జింగ్, ఫిషింగ్ హార్బర్, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ అభివృద్ధి ఉన్నాయన్నారు. అలాగే మత్స్య మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు ఖర్చు చేస్తాయని పేర్కొన్నారు. అలాగే కింద 58 ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, డ్రెడ్జింగ్ ప్రాజెక్టులకు మొత్తం రూ.3184.27 కోట్లలో కేంద్ర వాటాగా రూ. 1771.87 కోట్లు మంజూరు చేశామన్నారు. మంజూరైన ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు.

## అక్రమ క్వార్జ్ రవాణాకు మాకు ఏ సంబంధం లేదు

**సైదాపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త** ఎన్నో దశాబ్దాలుగా మైనింగ్ నిర్వహిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వ్యాపారం చేస్తున్న తమ సంస్థపై కొంత మంది మా కంపెనీకి సంబంధించిన లోగోను ఉపయోగించుకుని అక్రమంగా క్వార్జ్ వ్యాపారం చేస్తూ తమ సంస్థపై బురదజల్లేందుకు యత్నిస్తున్నారని శ్రీ కళ్యాణ రామ మైకామైన్ కంపెనీ యాజమాన్యం ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకళ్యాణ రామ కంపెనీ సంస్థ భాగస్వామి ప్రతినిధి, వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణయాచంద్ర మాట్లాడుతూ కలిచేడు ప్రాంతంలో ఎన్నో దశాబ్దాలుగా మైకా మైన్ నిర్వహిస్తూ దేశ విదేశాల్లో మా కంపెనీకి మంచి గుర్తింపు ఉందన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం నిర్ణయం మేరకు గత ఆరు నెలలుగా మైనింగ్ నిలిపివేయడంతో మేము ఎలాంటి కార్యకలాపాలు జరపడం లేదని అయితే కొంత మంది క్వార్జ్ ఖనిజాన్ని అక్రమంగా రవాణా చేసుకుంటూ తమ సంస్థకు చెందని లోగోను బ్యాగ్‌లపై ఉపయోగిస్తున్నారని, వారికి మాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. ఎక్కడైనా సంస్థకు సంబంధించిలోగో బ్యాగ్‌లతో రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే దీనిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు అభివృద్ధి పనులకే వినియోగించండి : ఎమ్మెల్యే




**బుచ్చి డిసెంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కౌన్సిలర్ సమావేశం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా అద్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గోన్నారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు కరెంటు బిల్లులకు కట్టవద్దని అభివృద్ధి పనులకు వినియోగించాలని ఆమె సూచించారు. విద్యుత్ బిల్లుల విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళతామని అన్నారు. కౌన్సిలర్ షేక్ షాహుల్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం పనులపైన విజిలెన్స్ కమీటి తనీఖి వేయించాలని కోరారు. లేవుట్లలో జరుగుతున్న అక్రమాలు బయటకు తీయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కాలువలకు వేసిన ఎస్టిమేట్లు సభ్యులకు తెలియజేయాలని అన్నారు. అందుకు స్పందించిన కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పూర్తి వివరాలు ఇస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు ఇరిగేషన్ కాలువలు ఆక్రమించి లేవుట్లు వేస్తే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌన్సిలర్లు పార్టీలు పక్కన పెట్టి నగర పాలక పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గోన్నారు.

## హైరిస్క్ గర్భిణీకి కిమ్స్‌లో అరుదైన చికిత్స విజయవంతం




**నెల్లూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** డెంగ్యూ వాధి సోకి రక్తకణాలు పూర్తిగా తగ్గిపోయి, ఆయాసంతో పాటు పొట్టలో నీరు చేరి ఉచ్చిపోయిన హైరిస్క్‌తో ఉన్న ఓ గర్భిణీకి తమ ఆసుపత్రిలో అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడామని కిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐవీఎఫ్, కాస్మోటిక్ గైనకాలజిస్టు డాక్టర్ మారం జనిత్వ తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను పేషెంట్‌తో కలిసి బుధవారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న కిమ్స్ ఆసుపత్రిలో విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ నగరానికి చెందిన 20 సంవత్సరాల వి.వైష్ణవి ఆరు నెలల గర్భవతి అన్నారు. అయితే ఆమెకు కొద్ది రోజుల క్రితం డెంగ్యూ సోకి ప్లేట్లెట్ రక్తకణాలు 15 వేలలోకి పడిపోయాయన్నారు. కడుపునొప్పి, జ్వరంతో నగరంలోని పలు ఆసుపత్రులకు తిరిగిందన్నారు. ఆమెను పరిశీలించిన డాక్టర్లు ఇక్కడ వైద్యం చేయలేమంటూ చెన్నైకి వెళ్లాలని సూచించాడన్నారు. ఆయాసంతో నడవలేని స్థితిలో పొట్టలో నీరు చేరిన పరిస్థితుల్లో గత నెల 24న కిమ్స్ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చారన్నారు. దీంతో తాము వెంటనే ఎమర్జెన్సీ వార్డులో చేర్చుకుని స్కానింగ్, రక్త పరీక్షలు చేశామన్నారు. కడుపులో ఉన్న బిడ్డ గుండెకు కూడా ఎక్కువగా కొట్టుకుంటుందన్నారు. ఈ స్థితిలో సింగల్ డోనార్డ్ పాటు జంటో రక్తకణాలు వైష్ణవికి ఎక్కించామన్నారు. ఎమర్జెన్సీ కేర్తో ఊపిరితిత్తులోని నీరును ,పొట్టలోని నీరు తగ్గించామన్నారు. ఇనరరల్ ఫిజిషియన్ డాక్టర్ రవికిరణ్, ఇంటిన్సివిస్ట్ డాక్టర్ జగదీష్ సాయంతో జీందరర్కగా గర్భిణీకి, అరుదైన చికిత్స చేశామన్నారు. రోగి కోలుకుందని డిశ్చార్చి చేస్తున్నామన్నారు. తమ ఆసుపత్రిలో ఉన్న అధునాతన వైద్యపరికరాలు వసతులు వల్ల రోగిని బతికించామన్నారు. హాస్పిటల్ లీవ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ కుమార్, ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ గిరి నాయుడు రోగికి వైద్యం చేసిన డాక్టర్లను అభినందించారు.

## మెడికవర్‌పై వస్తున్న కథనాలు అవాస్తవం, నిరాధారమైనవి




**నెల్లూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** వినియోగదారుల కోర్టు సింహపురి ఆసుపత్రి గురించి ఇచ్చిన తీర్పును వక్రీకరించి మెడికవర్ హాస్పిటల్స్‌కి అన్వయిస్తూ సామాజిక మాధ్యమాలలో వార్తా పత్రికలలో టీవీ ఛానెళ్లలో ప్రచురితమవుతున్న కథనాలను మెడికవర్ హాస్పిటల్స్ పూర్తిగా ఖండిస్తున్నామని ఆసుపత్రి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై ఆసుపత్రి యాజమా న్యం కొన్ని అంశాల మీద వివరణ మేరకు ఈ కేసు 2017వ సంవత్సరానికి సంబంధించినదని, అప్పటికి భారతదేశంలో మెడికవర్ హాస్పిటల్స్ సంస్థాగతంగా స్థాపించబడలేదని వారు తెలియజేశారు తద్వారా ఈ కేసు పూర్తిగా సింహపురి హాస్పిటల్స్‌కి సంబంధించినగా భావించాలన్నారు. ఇలాంటి అవాస్తవ, నిరాధారణమైన కథనాలను నమ్మవద్దని, ప్రచురించవద్దని కోరుకుంటున్నామన్నారు. తదుపరి వివరణలకై మెడికవర్ హాస్పిటల్స్ లీగల్ డిపార్టుమెంటును సంప్రదించాలని మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఆ ప్రకటనలో పేర్కొంది.

## సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, డిసెంబర్ 4 ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 9578 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 71.119టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 150, ఎన్ఎఫ్‌సికి 600, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరద కాలువకు2000 క్యూసెక్కులు వంతున నీటి ని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.64 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలా శయం అధికారులు తెలిపారు.

## 104 అంబులెన్స్‌లో రూ.175 కోట్లు దోపిడి

- 108లో ఇంకెంత..?
- సీబీఐ, సీఐడీలతో విచారణ చేయించాలి
- లెక్కకు మించిన అరబిందో ఘోరమైన పాపాలు
- విజయ్‌సాయిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక చట్టాలా..?
- దేశంలోనే రోల్ మోడల్‌గా ఎస్ఆర్ఎల్ఆర్, జీవీకేలు
- పెద్దల విషయంలో తప్పు చేస్తే వణుకు పుట్టాలి




**నెల్లూరు,డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** 1104, 108 అంబులెన్స్‌లను జీవీకే సంస్థ నుంచి 2019 లో అరబిందో సంస్థ చేజిక్కించుకున్న నాటి నుండి ఆసంస్థ కోట్లాది రూపాయలను దోచుకుందని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సత్యం రామలింగ రాజు, జీవీకే సంస్థలు 108 సర్వీసులను సమర్థవంతంగా దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. అరబిందో రంగంలోకి దిగినప్పటి నుంచి ప్రభుత్వం చెల్లించే నిర్వహణ ఖర్చులను అమాంతంగా రెట్టింపు చేశారని తెలియజేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో వ్యాపారమయం చేసేసి, సేవను వదిలేసి దోపిడిలోకి వెళ్లిపోయిందన్నారు. 2019 వరకు ఒక్కో 108 అంబులెన్స్‌కు పాతదైనా, కొత్తదైనా నెలకు జీవీకేకి రూ.1.30లక్షలు చెల్లిస్తుంటే అరబిందోవచ్చిన తర్వాత పాత వాహనానికి రూ.2.28 లక్షలు, కొత్త వాహనానికి రూ.1.78 లక్షలకు పెంచారన్నారు. 104 అంబులెన్స్‌కు నెలకు రూ.1.80 లక్షలు చెల్లించేలా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. 104 అంబులెనన్స నిర్వహణకు సంబంధించి అరబిందో సంస్థ రూ.175 కోట్లు అదనంగా వసూళ్లు చేసిందని అధికారుల విచారణలో తేలిందని ఆయన వెల్లడించారు. ఒక్క 104 అంబులెన్స్‌లకు సంబంధించి రూ.175 కోట్లు దోచేస్తే.. ఇక 108 అంబులెన్స్‌ల విషయంలో ఎన్ని కోట్లు తిన్నారో లెక్క లేలడం లేదన్నారు. 108 సర్వీసులకు సంబందించి గోల్డెన్ అవర్ పాటించలేదని కూడా కాగ్ నివేదిక స్పష్టం చేసిందని సోమిరెడ్డి వివరించారు. రెండున్నరేళ్ల కాలంలో 34 లక్షలకు పైగా కేసులకు సంబంధించి 17.80 లక్షల మంది పేషెంట్ల విషయంలో గోల్డెన్ అవర్ పాటించలేదని వెల్లడించిందని చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన బాధితుడు గంట లోపు ఆసుపత్రికి చేరితే గోల్డెన్ అవర్‌గా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పరిగణిస్తుందని తెలిపారు. అంబులెన్స్‌కునెలకు రూ.లక్ష అదనంగా తీసుకుంటున్నా 67శాతం కంటే ఎక్కువ కేసుల్లో గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్పించడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డాడు. 108 సర్వీసులకు 731 అంబులెన్స్‌లు ఉంటే సరైన నిర్వహణ సరిగా లేక రోజుకు సుమారు 150 వాహనాలను ఐడిల్‌గా పెట్టి సేవలకు వినియోగించలేదు. ఒక్కో అంబులెన్స్ రోజుకు కనీసం 4 కేసులకు అటెండ్ కావాలి. ఈ లెక్కన 150 వాహనాలను నడపకపోతే ఎంత మందికి 108 సేవలు దూరమయ్యాయని ఆరోపించారు. ఒక వ్యక్తిని మరో వ్యక్తి చంపితే పాత ఐపీసీ సెక్షన్ 302 చట్టం ప్రకారం జైలుకు పంపి జీవిత ఖైదు విధిస్తారు. కొన్ని కేసుల్లో మరణశిక్షలు పడిన సందర్భాలు ఉన్నాయి. దర్యాప్తు సంస్థల నివేదికలన్నీ పరిశీలించిన తర్వాత 2.5 ఏళ్ల కాలంలో సుమారు 34 లక్షల కేసులకు సంబంధించి 17.80 లక్షల మందిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రులకు తరలించలేకపోయారని విచారణలో తేలిందని వివరించాడు. ఆ 17.80 లక్షల మందిలో ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయో తెలియడం లేదని సోమిరెడ్డి అన్నాడు. ట్రస్టు పేరుతో 104, 108 అంబులెన్స్ బాధ్యతలను అరబిందో చేపట్టి సుమారు రూ.400 కోట్లు వరకు దోచేయడంతో పాటు ఎందరో అమాయకుల ప్రాణాలు బలితీసుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. విజయసాయిరెడ్డి వియ్యంకుడు రాంప్రసాద్‌రెడ్డి, విజయసాయిరెడ్డి అల్లు రోహిత్ ఆధ్వర్యంలోని అరబిందోసంస్థ చేసిన పాపాలకు ఏ శిక్ష వేయాలని సూటిగా ప్రశ్నించాడు .కాసుల కక్కుర్తితో ప్రజాధనం దోపిడి చేయడమే కాక అమాయకుల ప్రాణాలు తీసిన వారికి కఠిన శిక్షలు పడాలన్నారు. ఒక ప్రాణం పోతేనే జీవితఖైదు, మరణశిక్షలు విధిస్తే వేలాది మంది ప్రాణాలు పోయ్యేందుకు కారణమైన వారికి ఏ శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల ప్రాణాలు కావా.. వందల వేల కోట్లు దోచుకునే అరబిందో కంపెనీ ప్రతినిధుల ప్రాణాలకు ప్రత్యేకత ఉందా అని చంద్రమోహన్‌రెడ్డి నిలదీశాడు. పేదల ప్రాణాలను నిర్లక్ష్యం చేసే వారికి గుణపాఠం చెప్పేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబునాయుడికి, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు విజ్ఞప్తి చేస్తున్నానని, రూ.25 వేలు లంచం తీసుకున్న తహశీల్దార్‌ను క్షణాల్లో అరెస్టు చేస్తున్నారు. ఈ లెక్కన వందల కోట్లు దోచేసిన వారి విషయంలో ఎలా స్పందించాలన్నాడు. విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు కాబట్టి ప్రత్యేక చట్టాలుంటాయని ఆయన ప్రశ్నించాడు. ప్రభుత్వం, అధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని కఠిన చర్యలు చేపట్టాలన్నారు. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, మోసోయిన వారిని రక్షించాలన్నారు. ఇది ఆషామాషీ కేసు కాదు.. సీబీఐతో, సీఐడీద్వారా సమగ్ర విచారణ చేయిస్తామని సోమిరెడ్డి అన్నారు.

## పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా ఎస్పీ




**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** దర్యాప్తు పెండింగ్ ఉన్న గ్రేవ్ కేసులపై సత్వర పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, పారదర్శకంగా దర్యాప్తు పూర్తి చేసి, న్యాయశాఖతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశించారు. బుధవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో జరిగిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన జిల్లాలోని పోలీసు అధికారులకు కొన్ని విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు.

మిస్సింగ్ కేసుల చేధన, ఇతర తీవ్ర నేరాలకు పాల్పడే వారిని కట్టడి చేసే బాధ్యత డీఎస్పీలదేనని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలు, చోరీలు, మత్తు పదార్థాల నివారణపై దృష్టి పెట్టలని, ఈనెల 14 న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు.

రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారు నడవడిక సరిగా లేక మళ్ళీ నేరాలకు పాల్పడుతుంటే అటువంటి వారిపై షీట్స్ ఓపెన్ చేయాలన్నారు. గ్రామ సందర్శనలు పల్లె నిద్ర కార్యక్రమాలు చేపట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని, ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాల వద్ద తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా చేధించి, రికవరీ శాతాన్ని పెంచాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పలు రకాల కేసులు,వాటి దర్యాప్తు వివరాలు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య , అడిషనల్ యస్.పి. (ఏఆర్) జి. మునిరాజ, ఎస్బి , టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, డిటిసి, ఏఆర్ డీఎస్పీలు, లీగల్ అడ్వైజర్, జిల్లాలోని ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం కల్పించిన కలెక్టర్ ఓ ఆనంద్

### - డిఆర్ఓ చేతుల మీదుగా ప్రభుత్వ ఉద్యోగం నియామక పత్రం అందుకున్న హేమలత

### - జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 4, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు బుధ వారం జిల్లా రెవెన్యూ అధికారి జింక ఉదయ్ భాస్కర్ రావు షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అత్యాచార నిరోధక చట్టం కింద బాధ్యత కుటుంబ సభ్యులైన ఒకరికి మోదగమల హేమలతకు బిసి సంక్షేమ హాస్టల్ నందు క్లాస్ ఫోర్ ఉ ద్యోగ భద్రత కల్పిస్తూ నియా మక ఉత్తర్వులు అధికారికంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు బాధిత కుటుంబం తరఫు నుంచి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌కి, రెవెన్యూ డివిజనల్ అధికారి, ఏవోకి అభినందనలు తెలిపారు. అనంతరం కొప్పాల రఘు పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ తేదీ.08.01.2022న నెల్లూరు నగరం, హరినాథ్ పురంలో ఓ అపార్ట్మెంట్ నందు వాచ్మెన్‌గా పనిచేస్తున్న మొదగమాల మోహన్ ఎస్సీ మాదిగ కులానికి చెందిన వ్యక్తిని అదే ప్రాంతానికి చెందిన ఇద్దరు అగ్రకులాల వ్యక్తులు కలిసి మద్యం మత్తులో అమానుషంగా దళితుడిపై దాడి చేసి హత్య చేసిన విషయంపై స్థానిక బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఐఆర్ నెం. 8/2022, సెక్షన్ 302 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి ఆఫ్ ఎస్‌సి/ ఎస్టి (పిఓఎ) యాక్ట్, 1989 కింద కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో ప్రభుత్వం ద్వారా బాధ్యత కుటుంబాలకు రావలసిన మానిటరింగ్ రిలీఫ్ ఫండ్ 8.20 లక్షలు మొదటి స్టేజీలో ఇప్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆ కుటుంబంలో మోదగమాల మోహన్ భార్య అయిన మొదగమాల హేమలతకు జీవో ఎంఎస్. 95: సోషల్ వెల్ఫేర్ (సివి.పిఓఎ), డిపార్ట్మెంట్ కింద ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నేను జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులుగా ఉన్నప్పుడు ఈ కేసు మొదటి కేసుగా ఆనాడు రూరల్ డిఎస్పి గారు సమక్షంలో ఇన్వెస్టిగేషన్ కి హాజరవ్వడం జరిగిందని తెలిపారు. బాధ్యత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నగరంలో అట్టహాసంగా ప్రారంభమైన జేసీ మాల్

### జ్యోతి ప్రజ్వలన గావించిన సినీతార ప్రియాంక మోహన్

### ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, ప్రశాంతిరెడ్డిలు






**నెల్లూరు,డిసెంబరు4 ప్రభాతవార్త-విద్య** అత్యాధునిక ఫ్యాషన్స్‌ను అత్యల్ప ధరల్లో విక్రయిస్తూ అనతి కాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన జేసీమాల్ నూతన శాఖ బుధవారం నగరంలోని స్దానిక ట్రంకు రోడ్డు, విఆర్‌సి సెంటర్ వద్ద అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా ప్రముఖ సినీతార సరిపోదా శనివారం, గ్యాంగ్ లీడర్ ఫేమ్ ప్రియాంకమోహన్,ఎమ్మెల్యేలు కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తోపాటూ షోరూం అధినేతలు జనార్దన్‌రెడ్డి, జమునారెడ్డిలు పాల్గొన్నారు. తోలుత సినీతార ప్రియాంక మోహన్ రిబ్బన్ కట్‌చేయగా ఎమ్మెల్యేలు జ్యోతి ప్రజ్వలన గావించి మాల్‌ను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం షోరూంలోని అన్నీ ఫ్లోర్స్‌ను కలియతిరగి వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సినీతార ప్రియాంక మోహన్ మాట్లాడుతు మెట్రో నగరాల్లో గత కొద్దిరోజులుగా జేసీ గ్రూప్ సంస్ద రాణిస్తూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో నూతన శాఖలను ప్రారంబించటం సంతోషంగా ఉందన్నారు. సింహపురి వాసులకు నూతన ఫ్యాషన్స్‌ను పరిచయం చేసేందుకు నగరంలో జేసీ మాల్‌ను ఏర్పాటుచేయటం గర్వకారణమన్నారు. తాను సింహపురికి రావటం ప్రథమమని అయినా ఇక్కడి వారు చూపించిన ఆదరాభిమానాలు మరువలేనివన్నారు. ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, ప్రశాంతి రెడ్డిలు మాట్లాడుతు సుదీర్ఘ అనుభవంతో తెలంగాణ, ఆంధ్రాలో అనేక శాఖలను స్దాపించి విజయం సొంతం చేసుకున్న జేసీ మాల్ నిర్వాహకులు నగరంలో ప్రారంబించటం శుభపరిణామమని, సింహపురీయుల ఆదరణ జేసీమాల్‌పై ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యలను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. జేసీమాల్ అధినేతలు జనార్దన్‌రెడ్డి, జమునా రెడ్డిలు మాట్లాడుతు తమ మాల్‌లో పట్టు,ప్యాన్సీ, హైప్యాన్సీ చీరలు, డ్రస్ మెటీరియల్, లెహంగాస్, షట్స్, కిడ్స్‌వేర్, కుర్తీస్, మెన్స్, ఉమెన్స్, ఎతికల్‌వేర్స్ సరసమైన ధరలకు అందుబాటులోఉన్నాయన్నారు. అలాగే కంచిపట్టు చీరలను కంచి ధరలకే ఇక్కడ అందుబాటులోకి తెచ్చామన్నారు. అన్నీ వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో కేవలం 99 రూపాయలనుండే వస్త్రాలు అ



భించేఏకైక షోరూం తమదేనన్నారు. జిల్లా వాసులు తమను ఆదరించాలని కోరారు. కాగా సినీతార ప్రింయాంక మోహన్ నగరానికి విచ్చేస్తుం దన్న వార్త తెలుసుకున్న పురవాసు లు,ఆమేఅభిమానులు షోరూం వద్దకు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. దీంతో ఆప్రాంతం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో మాల్ డైరెక్టర్‌కృష్ణారావు,తెలుగుదేశంపార్టీ నేతలను కోడూరు కమలాకర్‌రెడ్డి,పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఆరోగ్య కేంద్ర భవనం పునాదులు



**సైదాపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోతేగుంట గ్రామంలో నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రం భవనం గ్రామ ప్రజలకు ప్రమాదకరంగా మారింది. ఈ ఆరోగ్య కేంద్రం భవనానికి పునాదులు తవ్వి వదిలేయడంతో కురిసిన వర్షాలకు సుమారు 10 అడుగులు గుంతలోకి నీరు చేరడంతో ప్రమాదకరంగా మారింది. భవనం నిర్మాణం చుట్టు పక్కల ప్రజలు నివసించడంతో వారు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో చిన్న పిల్లలు, మూగజీవులు ఉండే ప్రాంతం కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానిక ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రశాంతంగా జరిగిన రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు

**బిట్రగుంట, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట లో బుధవారం రైల్వే ట్రేడ్ యూనియన్ సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగినట్లు ఆర్ పి ఎఫ్ ఎస్సై మహేంద్ర తెలిపారు. పటిష్ట బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం యూనియన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## హిందూ సాంప్రదాయాన్ని పరిరక్షించాలని కోరుతూ పెంచలకోనకు పాదయాత్ర



**పొదలకూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** నానాటికి దిగజారి పోతున్న హిందూ సాంప్రదాయాన్ని పరిరక్షించాలని కోరుతూ విడవలూరు మండలం చౌకిచర్లకు చెందిన 30 మంది పెంచలకోనకు చేపట్టిన పాద యాత్ర బుధవారం పొదలకూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్రలోని బృందం సభ్యులు మాట్లాడుతూ మంగళవారం తెల్లవారుజామున తమ గ్రామం నుంచి పాదయాత్రను ప్రారంభించామని తెలిపారు. శుక్రవారం సాయంత్రానికి పెంచలకోనకు చేరుకుంటామని పేర్కొన్నారు. దేశంలో రోజురోజుకు హిందూ సంప్రదాయం దిగజారి పోతుందని, దీన్ని కాపాడే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. హిందూ సంప్రదాయాన్ని పెంపొందించే లా అందరిలో మంచి బుద్ధిని ప్రసాదించాలని పెంచల స్వామిని కోరుకుంటామని వివరించారు. మహిళలు, పురుషుల తో పాటు చిన్న పిల్లలు కూడా ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. సుమారు 110 కిలోమీటర్లు నడిచి పెంచలకోనను చేరుకుంటారు. జై శ్రీరామ్ అనే నినాదం ఉన్న కాషాయ రంగు జెండా పట్టుకొని దారి పొడవునా భక్తి పాటలు పాడుకుంటూ పాదయాత్రను కొనసాగిస్తున్నారు.

## 5 నుంచి రెవెన్యూ సదస్సులు

**బిట్రగుంట, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** బోగోలు మండలంలో ఈనెల ఐదు నుంచి 24వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ మలిశెట్టి సురేష్ కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సులో ప్రజలు రెవెన్యూ పరమైన సమస్యలపై వినతి పత్రాలు అందిస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. సదస్సులకు సంబంధించి ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభలకు రెవెన్యూ సిబ్బందిని ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ షెడ్యూల్ ని రూపొందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## పంట బీమా కోసం ప్రీమియం చేసుకోవాలి



**కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మండలంలోని కమ్మపాలెం, పెయ్యలపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నీట మునిగిన వరిపై జాగ్రత్తలు తీసుకోవాలని సస్యరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి పసల బీమా యోజన పథకం కింద పంట బీమా కోసం రైతులు వరి పంటకి ఒక ఎకరాకి 168 రూపాయలు ప్రీమియం చెల్లించుకోవాలని, సంబంధిత రైతు సేవా కేంద్రంలో పంట నమోదు పత్రం తీసుకొని మీ సేవలో లేక కామన్ సర్వీస్ సెంటర్లో ప్రీమియం చెల్లించాలని తెలిపారు. బ్యాంకులలో లోను తీసుకున్న రైతులకు బ్యాంకు ప్రీమియం చెల్లిస్తారని తీసుకొని రైతులకు ప్రీమియం చెల్లించాలని సూచించారు. వరిలో పంట బీమా చివరి ఈ నెల 31 కాబట్టి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ ఓ.సుజిత్ , డి .నవీన్ కుమార్, శ్రావ్య, పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్, రఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భీమా నమోదు చేసుకోవాలి



**విడవలూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మండలం ఊటుకూరు, పెద్దపాలెం గ్రామ పంచాయతీలలో పొలం పిలుస్తుంది కార్య క్రమం మండల వ్యవసాయ అధికారి వెంక ట కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ వరి, వేరుశనగ పంటలకు భీమా ప్రీమియం వరికి ఎకరాకి 168 రూపాయలు, వేరుశనగకు 60 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని తెలియచేశారు. అప్పుడే పంట రుణాలు రైతులకు అందుతాయని ఈనెల 15వ తేదీ వరకు ప్రతి రైతు పంట భీమా నమోదు చేసుకోవాలని కోరారు. అంతకుముందు వరి పంట పొలాలు పరిశీలన చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 6 నుండి రెవిన్యూ సదస్సులు



**వరికుంటపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని రెవిన్యూ గ్రామాల్లో ఈ నెల 6 వ తేది నుండి రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్ తెలిపారు. 6 వతేది నుండి వచ్చే నెల 3 వ తేది వరకు సదస్సులను నిర్వహించి రెవిన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించి, పరిష్కరించడం జరుగుతుందని తహశీల్దార్ అన్నారు. 6 న అలీవేలు మంగాపురం ,ఇస్కపల్లి, 7 న కొండాయపాళెం, కనియంపాడు, 10 న గణేశ్వరాపురం, గొల్లపల్లి, 11 న గువ్వాడి, జడదేవి, 12 న దక్కనూరు, తోటలచెరువుపల్లి, 13 న తొడుగుపల్లి, తూర్పుపాళెం, 17 న తూర్పు బోయ మడుగుల, తూర్పు రొంపిదొడ్ల, 18 దామంచర్ల, బోనిగలరావుపాడు, 20 న భాస్కరాపురం, వేంపాడు, 26 న వరికుంటపాడు, విరువూరు, 27న తూర్పు చెన్నంపల్లి, కాంచెరువు, 31 న మహ్మదా పురం, యర్రంరెడ్డి పల్లి, జనవరి 2 న నారెసింహపురం, రామదేవులపాడు, 3 న పామూరుపల్లి, పెద్దిరెడ్డిపల్లి గ్రామాల్లో సదస్సు లు నిర్వహించడం జరుగుతుందని కాబట్టి మండలంలోని రైతులు ఈ సదస్సులను సద్వినీయోగం చేసుకో వాలని తహశీల్దార్ హేమంత్ కుమార్ అన్నారు.

## పంటల భీమాను నమోదు చేసుకొండి



**వరికుంటపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** రబీ సీజన్లో సాగు చేస్తున్న పంటలకు తప్పని సరిగా 15 వతేది లోగా పంటల భీమాను చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి వి. రవికుమార్ తెలిపారు. ఈ పంట ప్రక్రియ ప్రారంభమైనదని రైతులు ఈ పంటతో పాటు పంటల భీమాను నమోదు చేసుకోవాలన్నారు. ఈ భీమా చేయించుకుంటేనే ప్రకృతి వైపరీత్యాల వలన వచ్చే నష్టాలకు ప్రభుత్వ సహాకారం అందుతుందని ఎవో రవికుమార్ తెలిపారు. రబీ లో శనగ, మినుము, పెసర, వేరుశనగ సాగు చేసే రైతులు ఈ పంట నమోదు తరువాత ఆయా వ్యవసాయ సహాయకుని వద్ద నుండి పంట సాగు పత్రాన్ని తీసుకొని మీ సేవ కేంద్రంలో ఈ నెల 15 వ తేది లోపు ప్రధానమంత్రి ఫసల్ బీమా ఫథకం కొరకు ప్రీమియం నగదు చెల్లించి నమోదు చేసుకొవాలన్నారు. వరి పంట సాగు చేసే రైతులు ఈ నెల 31 వ తేది లోపు నమోదు చేసుకొవాలన్నారు. ఒక ఎకరా శనగ పంటకు 56 రూపాయలు, మినుము పంటకు 38 రూపాయలు, పెసర కు 36 రూపాయలు, వేరుశనగ పంటకు 60 రూపాయలు, వరి పంటకు 168 రూపాయలు ప్రీమియం చెల్లించి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన నమోదు చేసుకొవాలన్నారు. ప్రీమియం చెల్లించిన రైతులకు పంట సాగు సమయంలో ఏమైనా నష్టం వస్తే ఒక ఎకరాకు శనగకు రూ 28 వేలు, మినుముకు 19 వేలు, పెసరకు 18 వేలు, వేరుశనగకు 30 వేలు, వరికి 42 వేల రూపాయలను భీమా క్రింద అందజేస్తారని తెలిపారు. కాబట్టి పంటలను సాగు చేసే రైతులు త్వరితిగతిన భీమా ను నమోదు చేసుకొవాలని ఆయన తెలిపారు.

## గిరిజన కాలనీలో ఆహార పొట్లాలు పంపిణీ



**బిట్రగుంట, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని రామ స్వామి పాలెం గిరిజన కాలనీలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల నివాసం ఉంటున్న ఇండ్లలోకి వర్షపు నీరు చేరడంతో ఆహారానికి ఇబ్బందులు పడటంతో తాసిల్దార్ మలిశెట్టి సురేష్ కుమార్ స్పందించి గిరిజన కాలనీని బుధవారం సందర్శించారు. దీంతో ఇబ్బందులు పడుతున్న గిరిజనులకు సచివాలయ భవనంలో ఆహారాన్ని స్వయంగా తయారు చేయించి గ్రామ రెవెన్యూ అధికారి రామ్మోహన్ రావు చేత పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యుమన్ రైట్స్ జిల్లా జాయింట్ సెక్రటరీ బత్తుల రవిచంద్ర పాల్గొన్నారు.

## కండలేరులో 54,500 టీయంసీల నిటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), డిసెంబరు4ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో బుధవారం ఉదయానికి 54,500 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 2150 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 1500 క్యూసెక్కుల చోప్పున మొత్తం 3650 క్యూసెక్కులు ఇన్ఫ్లోగా జళాశయంలోకి వస్తుండగా అవుట్ఫ్లోగా జళాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 850 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 120 క్యూసెక్కులు చోప్పున మొత్తం 980క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## అంతర్గత రోడ్ల దుస్థితి గురించి పట్టించుకోండి



**బిట్రగుంట, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వానాథరావుపేట పంచాయతీలోని విశ్వనాథరావుపేట, కొత్తూరు గ్రామాల్లో అంతర్గత రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయార యింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అడుగు వేయాలంటే మడుగులో నడవాలంటే ఎక్కడ జారిపడి పడిపోతారని అని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రోడ్లు అవసరమైన చోట్ల వేయడం లేదని విమర్శలు వస్తున్నాయి. తక్షణమే అద్వాన స్థితిలో ఉన్న రోడ్లను గుర్తించి శాశ్వతపరిష్కారాలు చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## బ్యాంకు ఖాతాదారులకు అవగాహన సదస్సు

**నెల్లూరు రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** రూరల్ నియోజకవర్గం లోని కొత్త ఎల్లంటి గ్రామంలో స్థానిక ట్రీస్ ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతాదారులకు పొదుపు గ్రూపు లకు అవగాహన సదస్సు ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ట్రీస్ సంస్థ సెక్రటరీ అహ్మద్ బాషా మాట్లాడుతూ ఒక ఖాతాదారుడు ఆన్లైన్ ట్రాన్సాక్షన్ జరుగుతున్నప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఫోన్స్ కి వచ్చే ఓటిపి.పిన్. సివిసి. అడిగే ఫోన్ కాల్స్ ను నమ్మొద్దని చెప్పారు. అలాంటి కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆ సంస్థ సోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానికులకు తెలిపారు. బ్యాంకు సేవల కోసం ఇతరులపై ఆధారపడే అవసరం ఉండకూడదు అన్నారు. బ్యాంకును ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అటల్ పెన్షన్ సుకన్య సమృద్ధి యోజన లాంటి స్కీములను ఉపయోగించుకోవాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అత్యంత జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఏటీఎం పిన్ నెంబర్ మారుతూ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు సంఘ బంధం నాయకురాలు దేవసేన పొదుపు మహిళలు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఎన్ఏఎస్ - 2024కి అమరావతి, జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**పొదలకూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని ఎన్ఏఎస్ 2024కి సంబంధించి రెండు పాఠశాలలను ఎంపిక చేసారు. అందులో అమరావతి ప్రైవేట్ పాఠశాల నందు 9వ తరగతి విద్యార్థులను, జడ్పిహెచ్ఎస్ అమ్మవారిపాలెం నందు 6వ తరగతి విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం మానవ వనరుల శాఖ జాతీయ స్థాయిలో ప్రతి ఏటా నిర్వహించే పరాక్ రాష్ట్రీయ సర్వేజన్ 2024 పరీక్షను అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఎంపిక చేసిన విద్యార్థులలోని విద్యా ప్రమాణాలు, వారి సామర్థ్యం సబ్జెక్టు వారీగా ఎంత మేర ఉందో అంచనా వేయుటకు ప్రతి ఏటా ఈ పరీక్షను నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా ఐఎఎస్ఈ బిఇడ్ కాలేజీ ఫీల్డ్ అబ్జర్వర్స్ ఎం. వెంకటేష్, టి. సుధాకర్, సిబిఎస్ఈ స్కూల్ టీచర్, వి. పల్లవి, జి. మాధుర్య, టిటిసి పల్లిపాడు మండల సిఆర్పిలు, అమరావతి పాఠశాల హెచ్ఎం సురేష్, జడ్పిహెచ్ఎస్ అమ్మవారిపాలెం హెచ్ఎం ఎం. విజయ కుమార్ ఈ పరీక్షలను నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి 2 ఎం. శోభనాద్రి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## నర్సరీ నిర్వహణకు అనుమతులు తప్పనిసరి



**వింజమూరు, డిసెంబర్4, ప్రభాతవార్త:** వింజమూరు ఉద్యానవన శాఖ పరిధిలోని కలిగిరి, వింజమూరు మండ లాల్లో నర్సరీ ఏర్పాటు చేయాలనుకున్న నిర్వాహకులు ఆంధ్ర ప్రదేశ్ నర్సరీ చట్టం 2010 నిబంధనల ప్రకారం నర్సరీ నిర్వహణకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని వింజ మూరు ఉద్యానవనశాఖాధికారి షేక్ షబ్బీర్ తెలిపారు. బుధవారం వింజమూరులో లైసెన్సులు లేని నర్సరీ నిర్వాహకులకు నోటీసులు జారీ ఈనెల 8వ తేదీ లోపు నర్సరీకి సంబంధించిన ధృవపత్రాలతో లైసెన్సులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్‌కు అవసరమైన దరఖాస్తులు స్థానిక ఉద్యానవనశాఖ కార్యాలయంలోను, రైతు భరోసాకేంద్రంలోను అందుబాటులో ఉన్నాయన్నారు. నర్సరీ నిర్వాహకులు మొక్కలు విక్రయించే సమయంలో అన్ని వివరాలతో కూడిన బిల్లులను రైతులకు ఇవ్వాలన్నారు. నర్సరీ చట్టాలపై నిర్వాహకులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కావున కలిగిరి , వింజమూరు మండలాల్లోని నర్సరీ నిర్వాహకులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సుబ్రహ్మణ్యం విద్యాసంస్థ



**వింజమూరు, డిసెంబర్4, ప్రభాతవార్త:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఒక వినూత్న పద్ధతితో వింజమూరులో శ్రీ సుబ్రహ్మణ్యం విద్యాసంస్థ వినూత్న పందాతో అడుగులు వేస్తూ ఎంసెట్, నవోదయ కోచింగ్‌లో అగ్రగామిగా నిలుస్తూ విద్యార్థుల ఆదరాభిమానాలను అతి తక్కువ కాలంలోనే చూరగొన్నదని ఉపాధ్యాయులు రాము, చెంచయ్య, పూర్ణ లు పేర్కొన్నారు. బుధవారం మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ డైరెక్టర్ సురేంద్రరాజు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. 2024-25 విద్యాసంవత్సరానికి గాను 60మంది విద్యార్థులతో ఫలితాలు రాణించేవిధంగా సంస్థ పనిచేస్తుందన్నారు. ఎక్కడా లేనివిధంగా విద్యార్థిని, విద్యార్థులకు వేరు వేరు హాస్టల్ వసతి కల్పించి నవోదయ, ఎంసెట్ కోచింగ్‌ను అనుభవజ్ఞులైన వారితో ఈ పోటీ ప్రపంచం కాలంతో పరుగెత్తేలా విద్యార్థులకు తర్ఫీదునివ్వడం అభినందనీయమన్నారు. ఒక ఉన్నత ఆశయంతో నెలకొల్పినదే సుబ్రహ్మణ్యం విద్యా సంస్థ అన్నారు. డైరెక్టర్ సురేంద్రరాజు తనకున్న అపార అనుభవంతో ఈ విద్యాసంస్థను ముందుకు నడుపుతున్నారన్నారు. బుధవారం నవోదయకు అడ్మిషన్లు ప్రారంభించారు. ఫిబ్రవరి నుండి నవోదయ కోచింగ్ ప్రారంభమవుతుందని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 7382214380 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## పాలూరు, దొండపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**కందుకూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త** కందుకూరు మండలంలోని పాలూరు, దొండపాడు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వి.రాము మాట్లాడుతూ ప్రస్తుతం అధిక వర్షాలు కారణంగా వరి మాగాణి పొలాల్లో నీరు నిలబడకుండా కాలువలు తీసుకుని బయటకు పంపాలని తెలిపారు. శనగ వేసి రైతులు భూమి భాగా ఆరిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలన్నారు. రైతులందరూ తప్పనిసరిగా మీ రైతు సేవా కేంద్రాల్లో పొలం పాస్ బుక్ లేదా కౌలు రైతు కార్డు ఆధార్ కార్డు తీసుకుని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంట నమోదు చేసుకోవాలని కోరారు. తద్వారా రాబోయే రోజుల్లో పంట నష్టం, పంటల భీమా వర్తిస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో పంట దిగుబడి అమ్ముకోవచ్చని తెలియజేశారు. అలాగే పంటలకు బ్యాంకు నందు రుణాలు తీసుకొని రైతులు రబీ సీజన్లో వేసిన పంటలకు భీమా చేయించుకోవాలని ఒక ఎకరానికి వరికి రూ.160, మినుము రూ.38, శనగ రూ.56 చొప్పున మీ కేంద్రాల్లో భీమా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ పర్యవేక్షకులు షేక్ కాశీం, జూనియర్ పశువైద్యఅధికారి షేక్ వెంకటేశ్వర్లు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పుస్తకాలను నేస్తాలుగా చేసుకోండి



**కావలిరూరల్, డిసెంబర్04 ప్రభాతవార్త :** పుస్తకాలను నేస్తాలుగా చేసుకుని ఒత్తిడిలేకుండా ప్రశాంతంగా చదివితే ప్రతిఒక్కరూ మంచి ఫలితాలు సాధిస్తారని కావలిమండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలియచేశారు. కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు మున్సిపల ఉన్నతపాఠశాలనందు బుధవారం 9వతరగతి చదువుతున్న విద్యార్థులకు పరకాష్ రాష్ట్రీయ సర్వేక్షన్-2024లో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో భాగంగా 9వ తరగతి విద్యర్థులు 91 మందికిగాను ప్రణాళికాబద్ధంగా 30 మందిని ఎంపికచేయడం జరిగింది. ఈ పరీక్షను బొగ్గుల అనిత పర్యవేక్షణలో ఓ.రమేష్ నిర్వహణలో జరుగు సందర్భంగా కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య విచ్చేసి పరీక్షజరిగే తీరుతెన్నులను పరిశీలించడం జరిగింది. అనంతరం 10వ తరగతి చదువుతున్న 10ఎ, 10బి సెక్షన్‌వారిని పరిశీలనచేయడం జరిగింది. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలనచేసి ఉపాధ్యాయుల రిజిస్టర్‌ను తనిఖీచేసి పనితీరుపట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూం, ఉపాధ్యాయులు ఐ.శ్రీనివాసులు, బి.శాంతకుమారి, సిఆర్‌పి నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వంటేరును సత్కరించిన ఓగిరాల సుధాకర్



**కావలిరూరల్, డిసెంబర్04 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా కావలిరూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయితి నడింపల్లి గ్రామానికి చెందిన ఓగిరాల సుధాకర్ బుధవారం కావలి కళుగోళమ్మ ఆలయంవద్ద వంటేరు వేణుగోపాల్‌రెడ్డిని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఓగిరాల సుధాకర్ మాట్లాడారు. కావలి కల్పవల్లి శ్రీ కళుగోళమ్మతల్లి, అమ్మలుగన్నఅమ్మ శ్రీ ముందరపొట్టెమ్మతల్లి ఆశీస్సులతో వంటేరు వేణుగోపాల్‌రెడ్డి ఆయురారోగ్యాలతో రానున్న రోజుల్లో మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని మరెన్నో ఉన్నతపదవులు అలంకరించాలని కోరడం జరిగిందని తెలియచేశారు.

## కావలి పి.జి సెంటర్‌నందు జాబ్‌మేళా

**కావలిరూరల్, డిసెంబర్04 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు మరియు సిడాప్ సంయుక్తంగా ఈ నెల 6వతేదీన విక్రమసింహపురి యూనివర్సిటీ కావలి పి.జి సెంటర్‌నందు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు జాబ్‌మేళా కార్యక్రమ నిర్వహించడం జరుగుతుందని ఎపియస్‌యస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయ్యూం, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వినయ్‌కుమార్, విక్రమసింహపురి యూనివర్సిటీ పి.జి సెంటర్ ప్రిన్సిపాల్‌లు తెలియచేశారు. ఈ జాబ్‌మేళానందు గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్, ముత్తూట్ పిన్‌క్రాఫ్, బ్లూస్టార్ క్లైమేటెక్ లిమిటెడ్ మరియు ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించెదరని తెలియచేశారు. నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న 10వ తరగతి, ఇంటర్, ఎనీడిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బి.టెక్ చదివిన నిరుద్యోగ యువత అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొను యువతీ, యువకులు వారి వెంట ఆధార్‌కార్డ్ జెరాక్స్, బయోడేటా-రెజ్యూమ్ తీసుకురావాలని తెలియచేశారు. మరిన్ని వివరములకు సెల్: 6301543185, 7286822789 నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## కోనలో శ్రీవారికి హుండీ ద్వారా రూ.79.66.645 రాబడి



**పెంచలకోన(రాపూరు), డిసెంబరు4ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి హుండీ లెక్కింపు ద్వారా రూ.79.66.645 రాబడి వచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఈ ఏడాది సెప్టంబరు 19వ తేది నుండి డిసెంబర్ 4వ తేది వరకు స్వామి వారికి భక్తులు 77రోజులలో హుండీ ద్వారా సమర్పించిన కానుకలను బుదవారం లెక్కించగా ఈ రాబడి వచ్చినట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు మిక్సిడ్ బంగారు ఆభరణాలు 000.290. 000గ్రాములు, మిక్సిడ్ వెండి ఆభరణాలు003.500.000 గ్రాములు యూ.ఎస్.ఎ 1 డాలర్లు 3, 10 డాలర్ 1, కూవైట్ 1 దినార్‌లు 7, 1/4 దినార్‌లు 6, 1/2 దినార్‌లు 1, 5 దినార్‌లు 1,10 దినార్‌లు 1, వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, హుండీ లెక్కింపు పర్యవేక్షణ నిమిత్తం జిల్లా దేవాదాయా శాఖాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఇనస్పెక్టర్ యం.సుధీర్, పెంచలకోన అవుట్ పోస్టు సిబ్బంది. ఎస్.బి.ఐ బ్యాంకు రిటైర్డ్ అసోసియేషన్ నెల్లూరు వారు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారన్నారు. వచ్చిన హుండీ రాబడిని పెంచలకోనలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో స్వామి వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

## నాగిరెడ్డిని పరామర్శించిన దొడ్డంరెడ్డి



**కోవూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ అగ్రివైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డిని బుదవారం గుడివాడలో ఆయన నివాసంలో జిల్లా వ్యవసాయ మండలి మాజీ చైర్మన్ డి.నిరంజన్‌బాబురెడ్డి పరామర్శించారు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను దొడ్డంరెడ్డి పరామర్శించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాస్‌రెడ్డి, పారిశ్రామికవేత్త రూప్‌కుమార్, పుచ్చపల్లి వెంకట రమణారెడ్డి, తదితరులున్నారు.

## సాలిపేట, మోచర్ల పొలం పిలుస్తోంది



**గుడ్లూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మండలంలోని సాలిపేట, మోచర్ల రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో బుధవారం వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రవికుమార్ రైతుల పంట పొలాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, నాయకులు, వ్యవసాయ సహాయకులు షారూక్, శైలజ, రైతులు పాల్గొన్నారు.

## కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలని ఈనెల 23న నిరసన



**కందుకూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా ఈనెల 23వ తేదీ నాడు కందుకూరులో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేపడుతున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతానని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సభలో వాగ్దానం చేసి కానీ నేటికి ఆ పక్రియ మొదలు కాలేదు, అందుకు నిరసనగా ఈనెల 23వ తేదీ నాడు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మౌన దీక్ష నిర్వహిస్తానని తెలిపారు. కావున నియోజకవర్గంలోని విద్యార్థి మేధావులు, ప్రజలు కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిపే వరకు పోరాటానికి సిద్దం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేస్తూ కందుకూరు, అద్దంకి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా అధికారంలోకి వస్తే వెంటనే అమలు చేస్తానన్న ముఖ్యమంత్రి ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ నిరసన తెలిపే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని ఉద్యోగస్తులకు విజ్ఞప్తి చేశారు.

## 6 వ తేది నుండి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు

**చేజర్ల డిసెంబర్ 4 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో ఈనెల 6 వ తేది నుండి 28 వరకు గ్రామ సచివాలయాలలో ఉదయం 10 గంటల నుండి సాయింత్రం 5 గంటల వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసిల్దారు మురళీ తెలిపారు. 6 వ తేది వావిలేరు, 7 వ తేది పాతపాడు, 10 వ తేది నెర్నూరు 11 వ తేది, తిమ్మాయిపాళెం, గొల్లపల్లి 12 తేది నాగుల వెల్టూరు అని ఆయన తెలిపారు. 13 వతేది బిల్లుపాడు, 17 వ తేది కోటి తీర్థం, తూర్పు ఖమ్మంపాడు, 18 వ తేది కాకివాయి, 20 వ తేది యనమదల, 21 వ తేది పెళ్లూరు, 22 వ తేది పెరమళ్ళపాడు, 23 వ తేది మామూదూరు, 24 వ తేది ఏటూరు, 26 వ తేది చిత్తలూరు, 27 వ తేది చేజర్ల, 28 వ తేది ఆయా గ్రామ సచివాలయాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. రెవిన్యూ సదస్సులో రెవిన్యూ సంబందించి సమస్యలపై అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. రెవిన్యూ సదస్సులో రెవిన్యూ అధికారులందరు పాల్గొంటారని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్వర్గీయ మాజీ సిఎం కొణిజేటి రోశయ్య అందరికి ఆదర్శం ఆర్యవైశ్యనేతల



**కావలి, డిసెంబర్04 ప్రభాతవార్త :** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య నేటి రాజకీయ నాయకులకు ఎంతో ఆదర్శమని కావలి పట్టణంలోని ఆర్యవై శ్యనేతలు కొనియాడారు. కావలి ఆర్యవై శ్యసం ఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ కార్యా లయంలో బుధవారం కొణిజేటి వర్ధంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర ౕమంలో పాల్గొన్న ఆర్యవైశ్యసంఘనేతలు మాట్లాడుతూ మృదుస్వభావి, ఆర్థికనిపుణుడు, సుదీర్ఘరాజకీయ అనుభవంకల్గిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన రాజకీయాలలో ఒక నిబద్ధత కలిగిన రాజకీయనేత అని కొనియాడారు.

## వర్షాలలో వరి సంరక్షణ చర్యలు తప్పనిసరి : ఏవో వెంకటసుబ్బారెడ్డి



**దుత్తలూరు,డిసెంబర్ 4,ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో వరి పంటను సాగు చేసుకుంటున్న రైతులు సంరక్షణ చర్యలు తప్పక తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్.వెంకట సుబ్బారెడ్డి అన్నారు.రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాని లేకుంటే తీవ్ర నష్టాన్ని చూడాల్సివస్తుందని హెచ్చరించారు.వరి పంట నేల వాలితే ముందుగా 20 నుంచి 30 నారు ముదులను పైకిలేపి కట్టలుగా కట్టాలని,పొలంలోని నీటిని పూర్తిగా తొలగించా లన్నారు. నేలవాలిన పంట లో వడ్లు మొలకెత్తకుండా ఉండేందుకు లీటరు నీటిలో 50 గ్రాములు ఉప్పు కలిపి పిచికారి చేయాలన్నారు.ప్రస్తుతం తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా అగ్గితెగులు సోకుతోందని దాని నివారణ కు లీటరు నీటిలో ట్రైసైక్లోజెల్ 0.6 గ్రాములు లేక కాసుగా మైసిన్ 2.5 మీ.లీ కలిపి పిచికారి చేయాలని సూచించారు.వర్షాలు తగ్గాక కాండం కుళ్లు వస్తే కార్బండిజం ఒక గ్రామును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి,ఆకుముడత తెగులు వస్తే కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ను రెండు గ్రాములు లేక ఫ్లూజం డియామైడ్ 40 మి.లి ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకొవాలని సూచించారు.

## బాంగ్లాదేశ్‌లో హిందువుల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించాలి..!

## ఇస్కాన్ ధర్మాచారులను వెంటనే విడుదల చేయాలి..!!

**కావలి, డిసెంబర్04 ప్రభాతవార్త :** బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మతోన్మాదదాడులను వెంటనే ఆపాలని హిందూసంరక్షణవేదికనేతలు డిమాండ్ చేశారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులో హిందూస౦రక్షణవేదిక ఆధ్వర్యంలో బుధవారం భారీర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో మహిళలు, కావలిపట్టణ ప్రజలు, బిజెపి, ఆర్‌యస్‌యస్, విశ్వహిందూపరిషత్ నేతలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. బాంగ్లాదేశ్‌లోని హిందువుల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు. ఇస్కాన్ ధర్మాచారులను వెంటనే జైలునుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్కడి మైనార్టీ హిందువుల ధన, మాన, ప్రాణాలను కాపాడేవిధంగా అంతర్జాతీయ సమాజంద్వారా బాంగ్లాదేశ్‌పై ఒత్తిడితేవాలని డిమాండ్ చేశారు. బాంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిజెపి రాష్ట్రనేత కందుకూరి వెంకటసత్యనారాయణ, తదితరనేతలు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

**పొదలకూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని చిందవోలు, మరుపూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి ఎ. వాసు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎ. వాసు మాట్లాడుతూ నారుమడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలులో భాగంగా నారుమడిలో ఉన్న నీటిని తీసివేయాలని 25 నుండి 30 రోజుల లోపు నారు నాటుకోవాలన్నారు. అలాగే నారును నాటేటప్పుడు తక్కువ నీరు వుండేలా నారును పై పైనే నాటుకోవాలని తద్వారా పిలకలు బాగా వస్తాయని తెలిపారు. అలాగే దీంతో ఎరువుల యాజమాన్యంతో భాగంగా ఎకరాకు 50 కేజీల డిఏపి, 15 - 20 కేజీ యూరియా, 15 కేజీల పొటాష్ ను ఆఖరి దమ్ముతో వేసుకోవలని తరువాత 15 రోజులకు ఒకసారి 40 కేజీల యూరియాను రెండు విడతలుగా పై పాటుగా తీసుకోవాలని, చివరి సారిగా 40 కేజీల యూరియా, 15 కేజీల పొటాష్‌ను కలిపి వరి నాటిన 45 నుండి 50 రోజుల లోపు పై పాటుగా చల్లుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనలో నెల్లూరు జిల్లాకు వరి, పెసర, మినుము, శెనగ, వేరుశెనగ పంటలకు భీమా చేసుకునే అవకాశం వుందని తెలిపారు. బ్యాంకు రుణం పొందని రైతులు ప్రీమియం చేసుకోవాలన్నారు.

## బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడికి నిరసన ర్యాలీ

**రాపూరు,డిసెంబరు4ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా వున్న హిందువులపై అక్కడ జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం రాపూరులో హిందూ ధర్మ పరి రక్షణ సమితీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సిద్దలయ్య సెంటర్ నుండి తహశిల్దార్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశిల్దార్ లక్ష్మ నరసింహంకు, ఎస్ఐ వెంకట రాజేష్‌కు బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువుల పై జరుగతున్న దాదులను అరికట్టాలని, పకృతి వైపరిత్యాలు సంబవించినప్పుడు ఎంతో మంది అనాదాలను, నిరాశ్రయులను ఆదుకున్న ఇస్కాన్ ప్రతినిధి కృష్ణదాస్‌పై అక్కడ దేశ ద్రోహం కేసు పెట్టి అరెస్ట్ చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్.ఎస్.ఎస్, కార్యకర్తలు,సమరసత సేవా సంస్థ సభ్యులు,వివిధ హిందూ సంఘాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు



**గుడ్లూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ఎట్టకేలకు గుడ్లూరు మండలంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను అధికా రులు నిర్వహి ంచారు. బుధవారం ప్రభాతవార్త దినపత్రికలో 'మండలంలో కనపడని వికలా ంగుల దినోత్సవం' ప్రచురిత మైన కథనానికి అధికారులు స్పంది ంచి వేడుకలు నిర్వహి ంచారు. మండల కేంద్రమైన గుడ్లూరు కేంద్రం నందు చిన్నారుల మధ్య బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి జి.గోవర్ధన్. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సమాజం, అభివృద్ధి యొక్క ప్రతి స్థాయిలో విభిన్న ప్రతిభావంతుల హక్కులు, వారి శ్రేయస్సును ప్రోత్సహించడానికి రాజకీయ సామాజిక ఆర్థిక, సాంస్కృతిక జీవితంలోని అన్ని అంశాలలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంజరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా యశ్వంత్ సాయి మెమరీ ట్రస్టు నిర్వాహకులు అద్దంకి అజయ్‌బాబు, కొత్తపేట ఏఏపీ ఉపాధ్యాయులు పిగిలి మనోహరం వారి సతీమణి ఎస్.లక్ష్మీశ్రీదేవి పిల్లలకు వాటర్ బాటిల్స్ టిఫిన్ బాక్స్ పంపిణీ చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ బేకరీ హరి కేక్ అందజేశారు. తల్లిదండ్రులు, పిల్లలకు భోజనాలు ఇన్నమూరి ప్రమీల సుధాకర్ బీజేపీ మండల అధ్యక్షులు, గొత్తుల హరిబాబు బీజేపీ గుడ్లూరు మండల ఉపాధ్యక్షులు ఏర్పాటు చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.రామ్‌మోహన్, రాళ్లపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అజయ్‌బాబు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఆర్పీలు శరత్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ స్టాఫ్ శివా, జీవిత, గుడ్లూరు మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గంగా భవాని, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ మారుతీరావు పాల్గొన్నారు.

## ఆదాని -జగన్మోహన్ రెడ్డి లంచాల బాగోతం పై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి



**బిట్రగుంట,డిసెంబర్ 04,ప్రభాతవార్త:** పారిశ్రామికవేత్త ఆదానితో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ల మధ్య విద్యుత్ కొనుగోలులో జరిగిన లంచాల బాగోతంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తేవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు.మండల సిపిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు కుంభోకణాల పై ప్రస్తావిస్తూ విచారణకు ఆదేశిస్తామని,ఇందుకు బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తున్నారని,అయితే ఆదాని -మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ల మధ్య జరిగిన ఒప్పందాలు,లంచాలపై పెదవి విప్పటం లేదని తీయబెట్టారు.దీనివల్ల వినియోగదారుల పై విద్యుత్ బిల్లు భారం మోపుతున్నారని దుయ్యబట్టారు.మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకటయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి తాము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు తొలగిస్తామని,విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని హామీ ఇచ్చి ప్రస్తుతం స్మార్ట్ మీటర్లు బిగించడంతోపాటు విద్యుత్ వినియోగదారుల పై ట్రూ ఆప్ చార్జీల పేరుతో అదనపు భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు.ఆదాని,జగన్మోహన్ రెడ్డి ల మధ్య జరిగని ఎప్పందంపై విచారణ చేపట్టకపోతే,విద్యుత్ చార్జీలు పెంచకుండా విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోకపోతే తాము రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పూనుకుంటామని వారి హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో కావలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

## పంట భీమాపై రైతులకు అవగాహన



**సైదాపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఊటుకూరు గ్రామ రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పంట భీమాపై రైతులకు అవగాహన కల్గించారు. వరి పంటకు ఎకరాకు రూ.168లతో ఇన్సూరెన్స్ చేసుకుంటే రైతుకు రూ.48వేలు ఎకరాకు భీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే మినుము పంటకు ఒక ఎకరాకు రూ.38లు చెల్లిస్తే రూ.19వేలు, పెసరకు ఎకరాకు రూ.36లు చెల్లిస్తే రూ.16వేలు రైతులకు భీమా వర్తిస్తుందని ఆమె తెలిపారు. అనంతరం వరి పంటలో వచ్చు వివిధ రకాల తెగుళ్ల గురించి చీడపీడలు వాటి నివారణ చర్యలపై ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## యంపీడీఓ కార్యలయంలో నూతన ఫర్నిచర్‌కు పూజలు



**రాపూరు,డిసెంబరు4ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని యంపీడీఓ కార్యలయంలో నూతనంగాకొనుగోలు చేసిన ఫర్నిచర్‌కు బుదవారం యంపీడీఓ మారెళ్ళ భవానీ పూజలు నిర్వహించారు. కార్యలయంలో రికార్డులు భద్రపరిచేందుకు సరైన బీరువాలు లేక గతంలో ఫైళ్ళు బయటే వుండేవి,ప్రస్తుతం యంపీడీఓగా వచ్చిన భవానీ కార్యలయంలో విలువైన రికార్డులు భద్రత లేకుండా వుండటం చూసి యంపీపీ అనుమతితో మండల పరిషత్ నిధుల నుండి 3 బీరువాలు, ఒక కంప్యూటర్ కొనుగోలు చేసి వాటికి పూజలు నిర్వహించి వాటిని వినియోగంలోకి తీసుకువచ్చారు.

## 30మంది సచివాలయ శిబ్బందికి మెమోలు



**కొండాపురం(కలిగిరి)డిసెంబర్04, ప్రభాతవార్త;** కొడాపురం మండలంలోపరిదిలో పనిచేస్తున్న 30మంది సచివాలయ శిబ్బందికి మెమోలు జారీ చేసినట్లు కొండాపురం మండల యంపిడిఓ ఆదినారాయణ తెలిపారు.బుదవారం యంపిడిఓ ఓ ప్రకటన విడుదలచేస్తూ తాను ఇటీవల సచివాలయాల సందర్శనకువెళ్లడం జరిగిందన్నారు. ఆసమయాలలో చాలామంది సచివాలయ శిబ్బంది విదులకు సక్రమంగా హాజరుకాకపోవడం తాను స్వయంగా చూడడంజరిగిందన్నారు. దీనితో వారిని పిలిపించి మాట్లాడినా ఫలితం రాలేదన్నారు. పైఅధికారులు దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాలప్రకారం 30మంది సచివాలయ శిబ్బందికి మెమోలు ఇవ్వడం జరిగిందని యంపిడిఓ తెలిపారు.

## ఆటోవాలాకు యూనీపాంలేకపోతే కోర్టుకే.



**కలిగిరి, డిసెంబర్04, ప్రభాతవార్త;** ఆటో డ్రైవర్లు, ఆటో యజమానులు తప్పనిసరిగా యూనీపాం దరించాలని ,లేనిపక్షంలో కేసులురాసికోర్టుకు పెట్టడం జరుగుతుందని కలిగిరి యస్ఐ ఉమాశంకర్ తెలిపారు. బుదవారం కలిగిరిలోని కొండాపురం సెంటర్లో యస్ఐ తన శిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్బ ంగా షాఫులవద్ద బజారులో అడ్డదిడ్డగా పెట్టిన ఆటోల ను తీయించారు. అనంతరం ఆటో డ్రైవర్లతో మాట్లాడు తూ ఆటోడ్రైవర్లు తమ ఆటోలను జాగ్రత్తగా నడపాలని వాహనాలకు ఇబ్బందులు కలగనీయ రాదన్నారు. ఆటోలకు ఇరువైపులా ప్యాసింజర్లను ఎక్కించుకోరాదన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా యూనీ ఫాం దరించాలన్నారు. గతంలో చెప్పినా మార్పురాలేదన్నారు.మరిఒకసారి ఇలా జరిగితే ఫైన్‌కాకుండా కేసులురాసి కోర్టుకు పంపడం జరుగుతుందన్నారు. షాపులకు అడ్డంగా నడిరోడ్డుపై ఆటోలు నిలపరా దన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కందుకూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు పి.అనసూయ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దిగుబడి ఆధారిత అనగా వైల్డ్ బేస్డ్ పంటల భీమా పథకం కింద కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసినట్లు ఆ మార్గదర్శకాల ప్రకారం మరి నెల్లూరు జిల్లాలో ఈ రబీ సీజన్‌కు 5 పంటలకు వరి, మినుము, శనగ, పెసర, వేరుశనగ పంటలు ఎంపిక చేశారని చెప్పారు. జిల్లాలో దిగుబడి ఆధారిత పంటల భీమా వర్తిస్తుందని, ఈ ఎంపిక చేయబడిన 5 పంటలలో వరి పంట కొరకు గ్రామాన్ని ఒక యూనిట్‌గాను మినుము, శనగ పంటలు మండల యూనిట్లుగా పెసర, వేరుశనగ పంటను జిల్లా యూనిట్‌గా భీమా పథకం అమలుకై పరిగణించబడతాయి. ఈ పథకం కింద వరి పంట కొరకు రైతు చెల్లించాల్సిన ప్రీమియం వాటా ప్రతి ఎకరానికి రూ.168 లు మినుము రూ.38లు, శనగ రూ.56లు, పెసర రూ.36లు, వేరుశనగ రూ.60లు గాను నిర్దేశించబడ్డాయి. ఈ పంటల భీమా పథకానికి బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకున్న రైతులు, రుణం తీసుకుని రైతులు ఇద్దరు అర్హులే. ఒక వేళ బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకున్న రైతులైతే ఎంపిక చేసిన పంటలకు పంట రుణం పొందిన సందర్భంలో సంబంధిత బ్యాంకు వారు ప్రీమియం వసూళ్లు చేసి భీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారు. ఒక వేళ ఏదైనా కారణాల వల్ల భీమా వద్ద అనుకుంటే ప్రీమియం తగ్గింపు నిలిపివేయమనే అభ్యర్ధన వ్రాతపూర్వకంగా నిర్దేశిత గడువు లోపల బ్యాంకులో సమర్పించాలి. భీమా మంజూరైన సందర్భంలో సంబంధిత బ్యాంకు రుణ ఖాతకు బ్యాంకు వారి ద్వారా పరిహారం చెల్లించబడుతుంది. ఒక వేళ రుణం తీసుకోని రైతులయితే తమ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ కానీ లేదా సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ లేదా పీఏసీఎస్ లేదా పోస్టాఫీసు ద్వారా కానీ వారి వారి ఆధార్, భూమి లేక కౌలు కార్డు, పంట వేసిన దృవపత్రాన్ని బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్‌లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి తక్షణం రసీదు పొందాలన్నారు. కాబట్టి రైతు సోదరులందరూ తప్పనిసరిగా పై విధానాలోల మీరురిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. మరింత సమాచారానికి మీ మండల వ్యవసాయాధికారి లేదా వీఏఏలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన కీచక భర్త



**ఉదయగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో భార్యపై భర్త కత్తితో దాడి చేసి హత్య చేసిన ఘటన ఉదయగిరి ఎస్టీ కాలనీలో చోటుచేసుకుంది. ఎస్టీ కాలనీలో నివాసముంటున్న మస్తాన్‌కు ఇందుతో ఏడేళ్ల క్రితం వివాహమైంది. మస్తాన్ మానసిక స్థితి సరిగా లేకపోవడంతో భార్య అమ్మగారి ఇంటికి వెళ్లింది. మంగళవారం సాయంత్రం మస్తాన్ అత్తగారింటికి వెళ్లి తన బిడ్డను తనకు ఇవ్వాలని భార్యను కోరగా భార్య అంగీకరించకపోవడంతో కత్తితో ఆమెపై దాడికి పాల్పడ్డాడు. దీంతో భార్య ఇందు అక్కడికక్కడే మృతి చెందింది. అయినప్పటికి హాస్పిటల్‌కి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నిందితుడు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## అంతర్ కళాశాలల ఆటలు క్రీడలు సాంస్కృతిక, సాహిత్యంలో బహుమతులు గెలుపొందిన వ్యవసాయ విద్యార్థులు



**ఉదయగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల ఉదయగిరిలో రెండో సంవత్సరం, మూడో సంవత్సరం వ్యవసాయ విద్యార్థులు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మొదటి దశ ఎస్వీ వ్యవసాయ కళాశాల తిరుపతి, రెండో దశ వ్యవసాయ కళాశాల బాపట్ల నందు చివరి దశ వ్యవసాయ కళాశాల నైరా ఇంటర్ కాలేజీ స్పోర్ట్స్ గేమ్స్ కల్చరల్ అండ్ లిటరరీ మీట్ 2024 -25 సంవత్సరానికి జరిగిన ఈ వెంట్స్ లలో బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు వ్యాయామం , ఆటలలో రాణించాలని సూచిస్తూ విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి కార్యకలాపాల అధికారి డాక్టర్ టి.గోపికృష్ణ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జి.రమేష్, డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ కిషన్ తేజ, ఫిజికల్ డైరక్టర్ రమణ, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ కమల ప్రియ, డాక్టర్ మనోజ్, డాక్టర్ శోభ, డాక్టర్ మాధవి, డాక్టర్ రాజేశ్వరి, బోధన ,బోధ నేతర సిబ్బంది బహుమతులు గెలుపొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## 7న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం



**సైదాపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 7వ తేదీన మెగా పేరెం ట్స్, టీచర్స్ సమా వేశం జరుగు తున్న నేపధ్యలో మండ౦లంలో ఉన్న 84 పాఠశాలలకు పేరెంట్స్, టీచర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీఓ పురుషోత్తంశివకుమార్ తెలి పారు. ఈ సమావేశానికి సం బంధించి బుధవారం ఎంఈఓ-1 దయాకరరావు, ఈవోపీఆర్డీ జిలాని ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 6వ తేదీ ముందుగా ప్రతి పాఠశాలను పారిశుధ్య సిబ్బంది శుభ్రపరచాలని సూచించారు. 7వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఉంటుందని, మధ్యాహ్నం పాఠశాలలో పిల్లలకు పెట్టే భోజనాన్ని పేరెంట్స్‌కు కూడా రుచి చూపించడం జరుగుతుందని తెలిపారు. దీనికి సంబంధించి ప్రతి పాఠశాలకు ప్రత్యేకాధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పిల్లలకు సంబంధించిన ఫ్రోగ్రెస్, పాఠశాల పరిశుభ్రత, ప్రవర్తన, మంచి వాతావరణం కల్పించుటపై సమావేశం జరుగుతుందని ఆయన అన్నారు.

## పరక్ రాష్ట్రీయ సర్వేక్షన్ నాస్..2024 కేంద్రం తనిఖీ



**గోనుపల్లి(రాపూరు),డిసెంబరు4ప్రభాతవార్త:** మండలంలోని గోనుపల్లి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పరక్ రాష్ట్రీయ సర్వేక్షన్ 2024 సర్వేలో భాగంగా 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక పరిక్షను బుదవారం మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులు బుదవారం పరిశీ లించారు. జి.వి.కె.చిన్నయ విద్యాలయం టి.జి.టి.కె రూపా ఆధ్వర్యంలో నెల్లూరులోని ప్రభుత్వ బిఈడి కళాశాల క్షేత్ర పర్యవేక్షకులు బీవి కృష్ణా రెడ్డి ఈ పరిక్షను నిర్వహించారు. ఈ పరిక్షా కేంద్రాన్ని యంఇఓ పరిశీలించారు. ఈయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయులు విజయలక్ష్మీ,పెనుబర్తి పాఠశాల సముదాయం సిఎం ఆర్డీ నర్సింహులు, ప్రసన్న తదితరులున్నారు.

## యంపిడిఓ కార్యాలయం మార్పు

కలిగిరి, డిశెంబర్04,ప్రభాతవార్త; కలిగిరి యంపిడిఓకార్యాలయాన్ని కలిగిరి 2 సచివాలయంలోకి మార్చడం జరిగిందని కలిగిరి యంపిడిఓ ప్రత్యుష ఓ ప్రకటనలో తెలిపారు. బుదవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ ఇప్పటివరకూ విదులునిర్వహిస్తు ఉన్నయంపిడిఓ కార్యాలయం రిపేర్లకు గురై విదులు నిర్వహించుటకు ఆమోదయోగ్యంగా లేదన్నారు. ఏదైనా వర్షాలు పడినా ఫైల్లనీ తడిసిపోతున్నాయన్నారు. యంపిడిఓ కార్యాలయం రిపేరులో ఉన్నందున పక్కనే ఉన్న కలిగిరి 2వ సచివాలయంలోకి యంపిడిఓ కార్యాలయం తరలించడమైనదన్నారు. ఈ విషయం ప్రజలు, ప్రజాప్రతినిదులు సంభందిత అధికారులు గుర్తించుకోవాలన్నారు.

## శ్రీ పొట్టిశ్రీరాములు పాఠశాలలో భారతీయ నౌకాదళ దినోత్సవం



**కావలిరూరల్,డిసెంబర్04 ప్రభాతవార్త :** కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలనందు 10 ఆంధ్రనావల్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం భారతీయ నౌకాదళ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూం అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నౌకాదళ విస్తరణ, ప్రాముఖ్యత, ఓడరేవులు, వాటి పనితీరు, యుద్ధసమయంలో దేశరక్షణకు ఉపయోగపడే విధానం గురించి క్షుణ్ణంగా యన్‌సిసి క్యాండెట్స్‌కు వివరించడం జరిగింది. అనంతరం ముఖ్యవక్త పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు కెయస్‌కె అంజాద్‌ఆలి మాట్లాడారు. నౌకాదళ సిబ్బంది నియామకాలు, దేశంకోసం వారుచేసే సాహసోపేత నిర్ణయాలు మరియు వారి కుటుంబాలకు దూరంగా ఉండి మనల్ని కాపాడుతున్న విధానాన్ని వివరించి యన్‌సిసి క్యాండెట్స్‌లో స్ఫూర్తిని నింపారు. యన్‌సిసి ఆఫీసర్ తిప్పిరెడ్డికొండారెడ్డి మాట్లాడారు. డిసెంబర్ 4న ఎందుకు మనం నావికాదళ దినోత్సవం జరుపుకోవాలి, భారతీయ నౌకాదళపితగా ఛత్రపతి శివాజీ భోంస్లేని ఎందుకు పిలవాల్సి వచ్చింది వాటిగురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2024 జూన్ 20 నుండి జూన్ 29 వరకు విద్యానగర్‌లోని యన్‌బికేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వార్షిక శిక్షణాతరగతులకు హాజరైన క్యాండెట్స్‌కు సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగింది. నౌకాదళదినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, బొమ్మలుగీయడం వంటి పోటీలలో ప్రతిభ కనపర్చిన క్యాండెట్స్ బి.దీక్షిత, పి.జ్ఞానశ్రీ, యం.ప్రణవిలకు యన్‌సిసి అధికారి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

ఫోటో1:హిందూ స్కూల్లో దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం.

హిందూ స్కూల్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

అనుమసముద్రంపేట,డిసెంబర్4,ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని స్థానిక మండల పరిషత్ హిందూస్కూల్లో ' భవిత సెంటర్' అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి డి.సాయిప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులు శారీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ మానసికంగా బలంగా ఉంటారన్నారు. దివ్యాంగులు వారికి కష్టమైన అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. వారికి తగిన శిక్షణ అందిస్తే 100శాతం విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అద్భుతంగారాణిస్తారన్నారు. దివ్యాంగ పిల్లలు సమాజంలో ఒక భాగమనివారు కూడా అభివృద్ధిచెందితే ఏ సమాజమైనా పురోగతిని సాధిస్తుందని అలాంటి దివ్యాంగ పిల్లల సమగ్ర అభివృద్ధికోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష భవిత కేంద్రాలను స్థాపించి దివ్యాంగ పిల్లలకు విద్య, వైద్య సేవలు , ఇతర సదుపాయాలు, మానసిక ఉల్లాసానికి సంబంధించిన ప్రత్యేకకార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దివ్యాంగులు ప్రత్యేక ఉపాధ్యాయుడు పి.మోహన్ మాట్లాడుతూ వైకల్యం అనేది ఒక సంఘటన మాత్రమే కానీ సమస్యకాదని అంటువ్యాధి అంతకన్నా కాదని వికలాంగులను ఎవరూ హేళనచేసి చూడరాదన్నారు. డి.రెహన్ మాట్లాడుతూ జాతి,మతం, కులం, వర్గం అనే సామాజిక లేదా ఆర్థిక వెనుకబాటు వంటి బేధభావనలు లేక ప్రత్యేక అవసరాలు గల పిల్లలు నైయుక్తికి అసరాలకు విలువలనిస్తూ ఇతర పిల్లలతో కలిసి గణాత్మక విద్యను అందించే కార్యక్రమమే సహిత విద్య అని అన్నారు. షేక్ సుల్తాన్ మాట్లాడుతూ దివ్యాంగుల విద్యాభివృద్ధికి డిజిటల్ విద్య ఇప్పుడు సమగ్ర శిక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్నా మన్నారు. ఈసందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ప్లేట్లు, నోట్‌బుక్‌లు, పెన్సిల్స్, పెన్నులు, హాట్‌బాక్సులు , జామెంట్రీ బాక్సులు , పాడ్‌లు తదితర విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## చికెన్ వేస్టు వాహనం సీజ్ చేసిన ఎస్ఐ



**కోవూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమ తులు లేకుండా చెన్నై నుండి చెర్లోపాళెం గ్రామా నికి వెళుతున్న చికెన్ వేస్టు వాహనాన్ని బుధ౦వారం కోవూరు ఎస్ఐ రంగనాద్‌గౌడ్ సీజ్ చేశా రు. సీజ్ చేసిన వాహనాన్ని స్టేషన్‌కు తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిబంధనలకు విరుద్దంగా చికెన్ వేస్టు చేపల గుంటలకు తరలించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోవూరు పోలీసులున్నారు.

## విడవలూరులో ఒక మోస్తారు వర్షం



**విడవలూరు , డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వర్షం అధికంగా రావడంతో వీధులు, ప్రభుత్వ కార్యాలయాలు చెరువు గుంటలుగా తలపిస్తున్నాయి.స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణం నీట మునిగి మండల ప్రజలకు దర్శనమిచ్చింది. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ మరల వర్షం రావడం మూలిగే నక్క పై తాటికాయ పడినట్లు సామెతగా అటు రైతులు ఇటు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## దొడ్ల కోదండరామిరెడ్డి దంపతుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చి డిసెంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సిహెచ్‌సి డైరక్టర్, తెలుగుదేశం నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డిని ఆయన సతీమణి మాజీ ఎంపిపి దొడ్ల విజయలక్ష్మీని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరామర్శించారు. ఇటీవల కోదండరామిరెడ్డి తండ్రి మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోదండరామిరెడ్డి ఇంటికివచ్చి వారిని పరామర్శించి, తనప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీచైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, విడవలూరు నాయకులు వంశీకృష్ణారెడ్డి, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, బత్తల హరికృష్ణా, తాళ్ళ నరసింహస్వామి, దుగ్గిశెట్టి హరినాద్, సాయి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యం లారీని పట్టుకున్న కావలి తహాశీల్దార్



**కావలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త** కావలి పట్టణ వెంగయ్యగారిపాలెం రోడ్డులో ఆముదాల దిన్నెవద్ద అక్రమంగా తరలివెళుతున్న రేషన్‌బియ్యం లారీని కావలి తహాశీల్దారు శ్రావణ్‌కుమార్ ఆకస్మికంగా బుధవారం దాడులు చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా తహాశీల్దారు మాట్లాడారు. సమాచారం మేరకు ఈ రేషన్‌బియ్యం లారీని పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ లారీలో 50కేజీలు తూకం కలిగిన 136 బస్తాలు అక్రమంగా తరలివెళుతున్నాయన్నారు. దాదాపు ఈ రేషన్‌బియ్యం విలువ మూడున్నరలక్షరూపాయల పైచిలుకు ఉంటుందన్నారు. ఈ రేషన్‌బియ్యంలారీ ఎక్కడినుంచి ఎక్కడకు వెళుతుందో అన్న సమాచారాన్ని రాబడుతున్నామన్నారు. రేషన్‌బియ్యాన్ని గోడౌన్‌కు తరలించి లారీని ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో అప్పగిస్తున్నట్లు తహాశీల్దారు శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## గ్రామ సభను ప్రజలు వినియోగించుకోవాలి తహాశీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 4, ప్రభాతవార్త** మండలం నాయుడు పాలెం గ్రామంలో 6వ తేదీ నుండి రెవెన్యూ గ్రామసభలు జరుగును న్నవి ఆయా గ్రామానికిచెందిన ప్రజలు, రైతులు స్వచ్ఛందంగా సమస్యలను తెలపవచ్చని తహాశీల్దార్ కె.స్ఫూర్తిరెడ్డి ఒక ప్రకటనలోతెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డులు, భూ సమస్యలు, ఇతర సమస్యలైన తెలియజేయాలని తద్వారా పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామసభ జరిగే గ్రామంలో రెవెన్యూ సిబ్బంది దండోరా వేసి ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు తెలియ జేయ లన్నారు

## ప్రభుత్వ ప్రతిష్ట పెంచేందుకే గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ గడపకు తీసుకెళ్లి, ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచేందుకే గడప గడప గడపకు కార్యక్రమాన్ని ప్రారంభించి నట్లు టిడిపి



నేత, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఏడాది పాటూ ప్రజల్లోనే ఉండి వారి బాగోగులు తెలుసుకునేందుకు రూపొందించిన గడప గడపకు కార్యక్రమాన్ని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి బుధవారం నెల్లూరు 19వ డివిజన్ లో ప్రారంభించారు. రామలింగాపురం సెంటర్ నుండి ఆరంభమైన ఈ కార్యక్రమ తొలిరోజు గిరిధర్ రెడ్డికి మద్దతుగా వేలాది మంది తరలివచ్చారు. అభిమానులు, టిడిపి నేతలు, కార్పొరేటర్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గిరిధర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించి కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని అభ్యర్ధించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకుంటే వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేరుగా తమ వద్దకు వస్తే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గడచిన పదేళ్లలో తన సోదరుడు, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రతీ ఇంటికి నాలుగు సార్లు చొప్పున వెళ్లారని, ఆయన స్ఫూర్తితోనే తాను ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గిరిధర్ రెడ్డి వెల్లడించారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాదని, ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజలతోనే ఉంటామని స్పష్టం చేశారు. అందుకే రూరల్ నుండి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు.

## వధువరులను దీవించిన మాజీ మంత్రి ప్రసన్న



**కోవూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త** కోవూరు మండల వైసిపి అద్యక్షులు నలబోలు సుబ్బారెడ్డి పోతిరెడ్డిపాళెం సర్పంచ్ శ్రీవాణిల ఏకైక కుమారుడు సుకుమార్ ,శిరిషల వివాహానికి కోవూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైసిపి అధికార ప్రతినిది నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గీతమ్మ దంపతులు విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వివాహా వేడుకలలో పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ వ్యవసాయ సలహామండలి జిల్లా అద్యక్షులు డి నిరంజన్‌బాబురెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ మాజీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మండలి వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, వైసిపి సీనియర్‌నాయకులు ఉదయ్‌బాస్కర్, గంగవరం ఉపసర్పంచ్ గోద మోష, న్యాయవాది శ్రీనివాసులురెడ్డి, గాజుల మల్లికార్జునరావు, అల్లం రాజా తదితరులు పాల్గొన్నారు.

## సంగీత ప్రపంచానికి రారాజు ఘంటసాల

### -పుష్పాంజలి ఘటించిన కళాకారులు



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** సంగీత ప్రపంచానికి రారాజు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు అని ఘంటసాల అభిమాని ,గాయకులు నీలకంఠం శ్రీనివాసులురెడ్డిఅన్నారు బుధవారం ఘంటసాల 102 వజయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి గాయకులు ప్రసాద్, రామచంద్రరావు. ఆనందలతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. తన సుసంపన్న గాత్రంతో సాక్షాత్తు అన్నమా చార్యులే అన్న రీతిన తన సు మధుర గాత్ర మాధుర్యంతో కలియుగ దైవం వెంకటేశ్వరుని ఓలలాడించినటువంటి గాన గాంధర్వుడు ఘంటసాల అని పేర్కొన్నారు.

## టిడ్కో గృహ సముదాయాలలో పారిశుద్ధ్య పనులు



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలోని 54 డివిజన్ వెంకటేశ్వరపురం టిడ్కో గృహ సముదాయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ పనులను నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి క్రమ తప్పకుండా 15 రోజులపాటు జరగనున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతిరోజు 30 మంది కార్మికులు గృహ సముదాయాల పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించి, ఏపుగా పెరిగిన గడ్డిని తొలగించి ప్రాంగణాలను శుభ్రం చేశారు. స్థానిక ప్రజలకు కీటకాల నుంచి సంరక్షణతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ ఎం.హెచ్.ఓ.డాక్టర్ చైతన్య తెలిపారు.

## పశువులు రోడ్ల పై కనిపిస్తే తప్పనిసరిగా గోశాలకు తరలిస్తాం



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువుల పై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదేశాల మేరకు పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా స్థానిక మద్రాస్ బస్టాండ్, వేదాయపాలెం. పొదలకూరు రోడ్డు, బారా షహీద్ దర్గా ,ప్రాంతాల్లో సంచరిస్తున్న 5 పశువులను కల్లూరుపల్లి గోశాలకు బుధవారం తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మదన్ మోహన్ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్ల పై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్ల పై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. అనంతరం పందుల పెంపకం దారులకు నోటీసులు అందజేసి జనావాసాల మధ్య పందులను వదలకూడదని తెలియజేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాకాండను ఆపాడాలి

**నెల్లూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** నిరసన తెలియజేస్తూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు హింసా కాండలను తక్షణమే ఆపాలంటూ నగరంలోని వీఆర్సీ మైదానం నుండి హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ జరిగింది. వీఆర్సీ మైదానం నుండి ప్రదర్శనగా బయలుదేరి హిందూ సంఘాలు గాంధీ బొమ్మ కనకమహల్ ఏసీ సెంటర్ మీదుగా గాంధీ బొమ్మ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది పల్నాటి రామదండు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న జరుగుతున్న అఘాయిత్యాలను ఖండించారు. ఇస్కాన్ సిటీ కార్యనిర్వాహకుడు రామకృష్ణ దాసుపై పెట్టిన అక్రమ కేసులను తక్షణం బంగ్లా ప్రభుత్వం ఉపసంహారించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లలితా మహేశ్వర స్వామి పీఠాధిపతి మహేష్ స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పేరుగాంచిన ఇస్కాన్ సంస్థకు చెందిన కృష్ణదాస్ పట్ల బంగ్లాదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు మానవ హక్కులను హరిస్తోందని ఆయన విమర్శించారు. ఈ ప్రదర్శనలో హిందూ సంఘాల నేతలు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పుట్టేటి సురేంద్రరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, కందికట్ల రాజేశ్వరమ్మ, చిలక ప్రవీణ్ కుమార్, విడతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం



**ఉదయగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త** ఉదయగిరిలో అభివృద్ధి పనులు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరువతో ఉదయగిరి ట్యాంక్ బంక్ సుంద రీకరణ పనులు వేగంగా సాగుతున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంక టరెడ్డి అన్నారు. ఈ గ్రామ కొలను సుందరీకరణంగా ఉంటుందని, ఉదయగిరికి ఎంతో ఆహ్లాదకరంగా మారుతుందని చెప్పారు. అవసరమైతే తన సొంత నిధులతో ఇంకా అభివృద్ధికి కృషి చేస్తానని, అలాగే ఇతర రాష్ట్రాలలో ఎలాగైతే ట్యాంక్ బండ్లు నిర్మించారో ఉదయగిరి ట్యాంకు బండ్‌ను మరో ఐలాండ్ లాగా నిర్మిస్తే బాగుంటుందని, మన ఉదయగిరి చూసి ఇతర నియోజకవర్గాలు గాని, ఇతర రాష్ట్రాలు గాని గర్వపడుతున్నాయని అన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి టీడీపీ నాయకులు ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మట్ల రామయ్య, మట్ల లక్ష్మయ్య, గంగాధర్, సురేష్, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించాలి



**కోవూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త** సీజన్‌లో వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా వ్యవసాయశాఖ ఇచ్చే సలహాలు సూచనలు తప్పక పాటించాలని వ్యవసాయ పరిశోదన స్థానం కీటక శాస్త్రవేత్త డాక్టర్ పరమశివ తెలిపారు. కోవూరు మండలం గుమ్మళ్ళ దిబ్బ గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా రైతులు విచక్షణ రహితంగా మందులు వాడడం వలన మిత్రపురుగులు నశించే అవకాశం ఉందని అన్నారు. రైతులు వ్యవసాయశాఖ సిఫారసు చేసిన మోతాదులోనే రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడుకోవాలని అన్నారు. వ్యవసాయ సంచాలకులు సుజాత మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులపై విజిలెన్స్ డ్రగ్ అధికారుల తనిఖీలు



**రాపూరు, డిసెంబరు 4ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని మందుల షాపులలో గుంటూరు రీజియన్ విజిలెన్స్ అధికారులు, జిల్లా డ్రగ్ ఇనస్పెక్టర్ ఆధ్వర్యంలో బుదవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు రీజియన్ విజిలెన్ డ్రగ్ ఇనస్పెక్టర్ జి.విజయ భాస్కర రావు మాట్లాడుతూ రాపూరులోని ఒక మందుల దుకాణం, ఒక వైద్యునిపై తమకు అందిన ఫిర్యదు మేరకు జిల్లా డ్రగ్ ఇనస్పెక్టర్ కీర్తి పవిత్రతో కలసి దాడులు నిర్వహించి సంబందింత, వైద్యుడు ఆసుపత్రి, మెడికల్ దుకాణాలలో దాడులు నిర్వహించి పరిశీలనలు నిర్వహించి, పలుమందుల శాంపిళ్లను సేకరించడం జరిగింద న్నారు. మెడికల్ దుకాణాల యజమానులు ప్రజలకు నాణ్యమైన మందులు, కాల పరిమితి వున్న మందులు, ప్రభుత్వ గుర్తింపు పోందిన మందులు మాత్రమే విక్రయించాలని, లేని పక్షంలో దాడులు నిర్వహించి చట్టప్రకారం కేసులు నమెదు చేయడం జరుగతుందన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘననివాళి



**నెల్లూరు, డిసెంబరు4 ప్రభాతవార్త-విద్య** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేగు షణ్ముగరావు ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలోని నెల్లూరు జిల్లా రైస కాన్వాసింగ్ అసోసియేషన్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ దివంగత డాక్టర్ కొనిజేటి రోశయ్య మూడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సభ్యులు మాట్లాడుతు సమైఖ్య రాష్ట్రంలో మంత్రిగా, ముఖ్యమంత్రిగా, విధులు నిర వ్రహించి 16సార్లు రాష్ట్ర బడ్జెన్‌ను ప్రవేశ పెట్టిన ఘతన రోశయ్యకే దక్కుతుందన్నారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు స్ఫూర్తి_దాయకమన్నారు. ఆర్యవైశ్యుల అభ్యునతికి రోశయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. రోశయ్యకు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో తమ అసోషియేషన్ ఆధ్వర్యంలో రోశయ్య కాంస్య విగ్రహ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కార్పోరేషన్ అధికారులను కోరటం జరిగిందని ఇంతవరకు తమకు స్తలాన్ని కేటాయించలేదన్నారు. వెంటనే రాష్ట్ర మంత్రులు నారాయణ, ఆనం రామణారాయణరెడ్డిలు స్పందించి స్థలాన్ని కేటాయించి విగ్రహ ఏర్పాట్లు చేయ్యాలని అప్పుటే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారిమి అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి శేగు షణ్ముఖరావు, చీఫ్ ఆర్గనైజర్ కోట గురుబ్రహ్మం, ఈసీ మెంబర్ సురేష్, రమేష్, శేషారావు, ఆంజనేయులు, కోండా ప్రవీణ్ శంకర్, సతీష, తదితరులు పాల్గొన్నారు.

## ఏడు ఏండ్ల సమస్యను ఏడు రోజుల్లో పరిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి



**లింగసముద్రం, డిసెంబర్4, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం మండలం లింగసముద్రం పంచాయతీలో గత 7 సంవత్సరాలుగా ప్రజలు నివాసం ఉంటున్న సర్వే నెంబర్‌లో 79 లో గ్రామ కంఠం నందు ఉన్న 18.80 ఎకరాలలో ఉన్న ఇంటి నివేశన స్థలాలు, నిర్మించిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చిన సమస్యకు పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో నవంబర్ 26వ తేదీ మంగళవారం లింగసముద్రంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం కోసం హాజరైన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు పలువురు సర్వే నెంబర్ 79 గ్రామ కంఠంలో రిజిస్ట్రేషన్ నిలుపుదల సమస్య గురించి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి అర్జీ రూపంలో సమస్యను తీసుకెళ్లడం జరిగింది. ఆ రోజు ఎమ్మెల్యే ప్రజలకు సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఈ సమస్య తీవ్రతను నెల్లూరు కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఓ.ఆనంద్ దృష్టికి తీసుకెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందిని తెలిపారు. ఎమ్మెల్యే తెలిపిన సమస్య పరిశీలించిన కలెక్టర్ ఆనంద్ సదరు సమస్యను పరిష్కరించి రీ సర్వే నెంబర్ 79లో రిజిస్ట్రేషన్లు జరుపుకునే విధంగా ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా తమ సమస్యను తెలిపిన వెంటనే పరిష్కరించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తదితరులకు లింగసముద్రం గ్రామ ప్రజలు తరుపున మండల టీడీపీ నాయకుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య బుధవారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోరాటాలకు తగిన గుర్తింపు



**నెల్లూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** మీరు చేసిన పోరాటాలకు గుర్తింపు వచ్చిందని, కార్యకర్తలకు మీరిచ్చిన ధైర్యమే, పార్టీని బతికించిందని, మీ సహకారంతోనే పార్టీని బలోపేతం చేశామంటూ ఆరో డివిజన్ ముఖ్య నేతలు, శివాలయ కమిటీ సభ్యులు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని ఘనంగా సత్కరించారు. బుధవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసానికి వచ్చిన నేతలు ఆయన్ని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. రెండో సారి నుడా చైర్మన్‌గా పదవి దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొని పార్టీని బతికించారని వెల్లడించారు. పప్పుల వీధిలోని శివాలయ నిర్మాణానికి మంత్రి నారాయణతో కలిసి సహకారం అందించారని గుర్తు చేశారు. నుడా చైర్మన్‌గా ఉన్న సమయంలో పప్పుల వీధిలో ఉండే పార్కును సుందరంగా తీర్చిదిద్దారని నాయకులు తెలిపారు. మంత్రి నారాయణ సహకారంతో ఆరో డివిజన్‌లో ఉండే సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై కోటంరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మంత్రి నారాయణ అభివృద్ధికి కేరాఫ్ అని, వైసీపీ ఆపేసిన అభివృద్ధిని పరుగుల పెట్టిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండ ప్రవీణ్, రఘురామిరెడ్డి, రవి, సురేష్, రామకృష్ణ, సుధాకర్, హరి, చరణ్, బాబు, కళ్యాణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యం ఎమ్మెల్యే



**బుచ్చి డిసెంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని బెజవాడ గోపాల్‌రెడ్డి నగర్‌లో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సచివాలయాన్ని ప్రారంభించారు. బుచ్చినగర పంచాయితీకి సంబందించిన జెసిబి, మరియు ఫాగింగ్ మిషన్ ప్రారంభించారు. అనంతరం నగర పంచాయితీలో పనిచేసే 117 మంది పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్స్‌తోపాటు శానిటేషన్ హెల్త్‌కిట్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు తమ ఆరోగ్యాలను పణంగా వుంచి మన ఆరోగ్యాన్ని పరిరక్షించే పారిశుద్ధ్యకార్మికుల సేవలు అమూల్యమని అన్నారు. ప్రభుత్వ పరంగా పారిశుద్ధ్య కార్మికులకు అందాల్సిన సౌకర్యాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని శానిటేషన్ వర్కర్స్ సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే స్థానిక కౌన్సిలర్లు కూడా ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని కోరారు. ప్రజలచే ఎన్నికైన ప్రజాప్రతినిదులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం నగర మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు షేక్ షాహుల్, పుట్టా లక్ష్మీకాంతమ్మ, తాళ్ళ వైష్ణవి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, కౌన్సిలర్ పఠాన్ నస్రీన్, మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా, కౌన్సిలర్ రహమత్, రాచూరు సత్యనారాయణ, శ్రీదేవి, తాళ్ల నరసింహస్వామి, వల్లూరు రాఘవరెడ్డి, మైనార్టీనాయకులు షేక్.ఫర్వీనా, షేక్ షబ్బీర్, సర్దార్, ఇలియాజ్, షబ్బీర్, పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

## పార్ధివదేహం పెట్టుకోవడానికి స్దలం కేటాయించండి



**బుచ్చి డిసెంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో పార్ధివదేహన్ని దాచిపెట్టుకోవడానికి స్థలం కేటాయించాలని రాజ్‌కుమార్, మాటేటి రత్న ప్రసాద్ ఎమ్మేల్యేకి వినతి పత్రం సమర్పించారు. బుచ్చిలో ప్రజలు మృతదేహాన్ని దాచిపెట్టుకునేందుకు కనీసం గది కూడా లేకుండా నానా ఇబ్బందులు పడుతున్నారని వారు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వద్ద వాపోయారు. ఈ సందర్బంగా వినతి పత్రం అందజేశారు.

## మెప్మా ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం



**ఆత్మకూరు, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మెప్మా టిఎంసి మాధవి ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ పలువురు వికలాంగులను శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నెల్లూరులో జిల్లా కలెక్టర్ నిర్వహించారని , తుఫాన్ కారణంగా ఆత్మకూరులో భారీ వర్షం కురవడంతో ఆత్మకూరులో బుధవారం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఆత్మకూరులో 17 వికలాంగుల పొదుపు గ్రూపులున్నాయని వారికి ప్రభుత్వం ద్వారా లోన్లు మంజూరు చేసి ఆర్థికంగా వారు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌పిలు, గ్రూపు లీడర్లు పాల్గొన్నారు.

## బాక్సింగ్ లో రాణించిన విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే



**కోవూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మచిలీపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ బాక్సింగ్ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచి 12 వెండి 1 కాంస్య పతకాలు సాధించిన కోవూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విద్యార్థినులను బాక్సింగ్ క్రీడలో ప్రోత్సాహించిన పిఇటి దేవిక, ప్రధానోపాధ్యాయురాలు ఘాన్సీరాణి గార్లను ఎమ్మెల్యే ప్రశాంతి ప్రశంశించారు.

## చికెన్ వేస్ట్ చేపల మేతగా వాడితే కఠిన చర్యలు ఎమ్మెల్యే



**కోవూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త:** చికెన్ వేస్ట్ చేపల మేతగా వాడకాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిఓ 56 జారీ చికెన్ వ్యర్థాలు తిన్న చేపలు తింటే ప్రజారోగ్యానికి ముప్పుచికెన్ వేస్ట్ తరలించే వాహనాలను అడ్డుకోండని కోవూరు నియోజకవర్గ పరిధిలోని పోలీసు అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు కుళ్ళిన చికెన్ వ్యర్థాలుపశు కళేబరాలు మేతగా వాడుతూ ప్రజారోగ్యంతో చెలగాట మాడుతూ చేపల రైతులపై చట్టపర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గ పరిధిలోని పోలీసు అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని విపిఆర్ నివాసంలో ఆమె బుచ్చి కోవూరు విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట మండలాలకు చెందిన పోలీసుఅధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు చేపల మేతగా వాడేందుకు అక్రమంగా తరలిస్తున్న కోళ్ల వ్యర్థాలు తరలించే వాహనాలను అడ్డుకోవాలని చెప్పారుచికెన్ వేస్ట్ చేపలమేతగా వాడకాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిఓ 56 జారీ చేసిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. పోలీసు మత్స్యశాఖ, రెవెన్యూ అధికారులు చికెన్ వేస్ట్ చేపల మేతగావాడే రైతులకు నిషేధాజ్ఞలపై అవగాహన కల్పించాలనికోరారు. నిషేధాజ్ఞలను ఉల్లఘించి అక్రమంగా కోళ్ల వ్యర్థాలను మేతగా వాడాకాన్ని నియంత్రించాలని కోరారు